## చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు

- తక్కువ ఖర్చుతో అధిక ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- మధిర మండలంలో ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాం నిర్మాణం, రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సి.ఎం.

6వ పేజీలో...





సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 21, ఏప్రిల్ 2025
8 పేజీలు





# యువకులకు శాపంగా మారిన ఎక్సైజ్ అధికారులు

- మద్యానికి బానిసై ప్రాణాలను పణంగా పెడుతున్న యువకులు
- కల్తీ మద్యం సేవించి మంచానా పడుతున్న యువకులు
- 24/7 అందుబాటులో బెల్ట్ షాపులు
- ఒక బాటిల్‌పై రూ 80ల అధిక ధరతో విక్రయిస్తున్న బెల్ట్ షాపులు
- అడిగేవారే లేకపోవడంతో రెచ్చిపోతున్న సిండికేటు గాళ్ళు
- 26 సంవత్సరాలకే ముగిసిపోతున్న యువకుల జీవితాలు
- కలెక్టర్ సార్ ఎమ్మెల్యే సారు జర బెల్ట్ షాపులను సిండికేటు వ్యవస్థను నిర్మూలించండి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండల వ్యాప్తంగా యువతరం పూర్తిగా మద్యానికి బానిసాగ తమ జీవితాలను విచిన్నమయ్యే విధంగా ఎక్సైంజ్ అధికారులు ప్రవర్తిస్తున్నారని మండల యువకులు ఎక్సైంజ్ అధికారులపై మండిపడుతున్నారు. మండలంలో ఏ మూలాన ఉన్న గుడుంబా పట్టుకునే ఎక్సైంజ్ అధికారులు ఎక్కడపడితే అక్కడ కనిపించే బెల్ట్ షాపులను ఎందుకు వదిలేస్తున్నారని యువతరం ప్రశ్నిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు బడి పక్కన గుడి పక్కన నేషనల్ హైవే మీద వెలసిన బెల్ట్ షాపులపై వైన్ షాపులపై ఎక్సైంజ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల యువకులు అధికార యంత్రంగాని ప్రశ్నిస్తున్నారు.ఎక్సైంజ్ అధికారుల శాపంగానే మండలంలో యువకులు మద్యానికి బానిసలుగా మారారని బెల్ట్ షాపులలో అధిక ధరలతో మద్యం విక్రయించడంతో మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులు కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని 24/7 బెల్ట్ షాపులు అందుబాటులో ఉండడంతో యువకులు పగలు రాత్రి తేడా లేకుండా మద్యం సేవించి మధ్యానికి బానిసలు అవుతున్నారని కుటుంబ పోషణ భారమై తమ జీవితాలను పోగొట్టుకున్న సంఘటనలు చాలానే ఉన్నాయి.



వివరాలు 2లో..

# భూభారతి చట్టం ద్వారా రైతుల, ప్రజల సమస్యలు సులభ పరిష్కారం



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) : భూ భారతి చట్టం ద్వారా రైతుల ప్రజల సమస్యలు సులభ మార్గంలో పరిష్కారం అవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం బొజ్జాయిగూడెంలోని ఎస్.ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం౨ 2025 అవగాహన కార్యక్రమం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటీల్ మాట్లాడుతూ గ్రామాలలో భూముల సర్వేనెంబర్ అందరికీ తెలుస్తుందని కానీ అది ఎక్కడ ఉందో ఏ హద్దుల్లో ఉందో తెలుసుకోలేకపోతున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా కొత్తగా వచ్చిన భూభారతి చట్టం ద్వారా అధికారులు తమ గ్రామానికి వచ్చి సభల ద్వారా పరిశీలన చేసి నిజాలు గ్రహించి పాస్ పుస్తకాల్లో మ్యాప్ ద్వారా హద్దులు పేర్కొని పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తద్వారా రైతుల ప్రజల భూములు కబ్జాలకు ఆస్కారం లేని విధంగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ అన్నారు. సాదా బైనమా భూముల విషయంలోనూ గత చట్టం కంటే భూభారతి చట్టం ద్వారా పరిష్కార మార్గం ఇప్పుడు సులువుగా లభిస్తుందన్నారు.



2లో

## చెరువుబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

3లో



## జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులో విశ్వామిత్ర చౌహాన్



2లో

# యువకులకు శాపంగా మారిన ఎక్సైజ్ అధికారులు

మొదటి పేజీ తరువాయి

మద్యం మత్తులో పడి 27 సంవత్సరాలు గడవక ముందే ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన టేకులపల్లి మండలం టేకులపల్లి గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ బజార్లో చోటుచేసుకుంది. కంగాల రమేష్ తండ్రి బుచ్చయ్య 27 సంవత్సరాలు కల్తీ మద్యం సేవించి సేవించి అనారోగ్యం పాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత కొద్ది రోజుల క్రితమే మరణించిన సంఘటన తెలిసిందే. టేకులపల్లి పంచాయతీ కొమరం భీం బజార్ కి చెందిన గోగాలి నరేష్ సన్నాఫ్ చిన్న బుచ్చయ్య వయసు 26 సంవత్సరాలు కల్తి మద్యం సేవించి సమయంతో సందర్భం లేకుండా బెల్ట్ షాపులలో కల్తి మధ్యాన్ని సేవిస్తూ అనారోగ్యం పాలై మంచాన పడి ఉన్నాడు వీరికి గల కారణం కేవలం అధిక ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న దుర్బుద్ధితో మద్యం కల్తీ చేస్తున్న మద్యం సిండికేటుగాళ్లు మామూళ్ల మత్తులో తెలియాడుతున్న ఎక్సేంజ్ అధికారులే ప్రధాన కారకులని మండల యువకులు ఆరోపిస్తున్నారు. ఎక్సేంజ్ అధికారులు మద్యం సిండికేటుగాళ్లు మండలానికి శాపంగా మారారని ఇటువంటి వారిని ఉపేక్షించకూడదని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికే యువకులు తమ జీవితాలను నాశనం చేసుకున్నారని వారి కుటుంబాల్లో శోకాన్ని మిగిలిచ్చారని రాబోయే తరాల యువకులను మద్యానికి బానిసలుగా మారకుండా చూడవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని మండల యువకులు కోరుతున్నారు. ఇప్పటికైనా మండలంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సేంజ్ అధికారులపై మద్యం సిండికేటుగాళ్లపై జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల యువకులు ప్రజలు కోరుతున్నారు.

# భూభారతి చట్టం ద్వారా రైతుల, ప్రజల సమస్యలు సులభ పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

ఒక కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ములలో ఇద్దరు స్లాబ్ బుక్ చేసుకుని మిగతా ఇద్దరి వాటా సైతం తెలియకుండా కబ్జా చేయడం ఈ విషయం తెలుసుకున్న మిగతా ఇద్దరు వచ్చి ఆపమని రిజిస్ట్రేషన్ చేయవద్దని కార్యాల చుట్టూ తిరిగే వారని పేర్కొన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదని కబ్జాలకు గురికాకుండా రైతుల భూములకు హద్దులతో కూడిన మ్యాపును పాస్ పుస్తకాల్లో ప్రింట్ చేయడం వల్ల రైతులు ఇబ్బంది పడే అవకాశం లేకుండా పోతుంది అన్నారు. భూ సమస్య ఉన్న రైతు ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పుడు నిర్ణీత సమయంలో అనగా 30 రోజులలో భూ సమస్యకు పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. గతంలో లాగా రైతులు ప్రజలు భూ సమస్యలపై నెలల కొద్ది కార్యాలను చుట్టూ కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం ఉండదన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారి ఉండటం మూలంగా తగాదాలున్న భూ విషయాలు తెలుస్తాయని, భూముల తగాదా పడ్డ వారికి అప్పుడు అధికారులు చెప్పిన మాటలు వింటారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ధరణి వల్ల ప్రజలు రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, నేడు భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. ధరణి ద్వారా సంభవించిన రైతుల కష్టాలు ఇక ఉండవన్నారు. అన్యాక్రాంత భూముల విషయంలో భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ హక్కుల పరిరక్షణ భూ సంబంధిత లావాదేవీలను సులభంగా పరిష్కరించబడడానికి రూపొందించిన భూ భారతి చట్టం అని అన్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని రైతులకు ఇబ్బందులు లేకుండా భూ సమస్యల పరిష్కారం చేసేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని కోరం కనకయ్య అన్నారు. ఇప్పటికే ఎన్నికలలో ఇచ్చిన హామీలు పూర్తి కావస్తున్నాయని రైతుల కోసం మిగిలి ఉన్న పొడు భూము లకు పట్టాలను ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ బండ సబ్సిడీ పథకం రైతు భరోసా ఆత్మీయ భరోసా ఉచిత విద్యుత్, సన్న బియ్యం పథకం, రూ 10 లక్షల వరకు ఉచిత వైద్యం రైతుల రుణమాఫీ తదితర కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ 15 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తి చెందుతున్నారని ఇంకా సమయం మూడున్నర సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండడంతో మిగతా అన్ని సమస్యలు పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలను మరోవైపు అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకుడు ఇల్లందు ఎమ్మార్వో కోటా రవికుమార్, ఎంపీడీవో ధన్సింగ్, డిఎల్పిఓ, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, ఇల్లందు మాజీ వాయిస్ ఎంపీపీ మండల రాము, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నందకిషోర్, ఇల్లందు పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలిపల్లీ స్వరూప, బి బ్లాక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు కమలమ్మ,బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, బానోత్ శారద, జానీ మియా, మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం, పడిదల నవీన్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులో విశ్వామిత్ర చౌహాన్



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** పర్యావరణ పరిరక్షణ కొరకు వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతూ ప్రముఖులతో మొక్కలు నాటిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిస్తున్న విశ్వామిత్ర చౌహాన్ ను గుర్తించిన జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు వారు 1035 మొక్కలు నాటినందుకు గాను రికార్డులో చోటు కల్పించారు. ఈ రికార్డును నిర్వహకులు సినీ ప్రముఖుడు సుమన్ చేతుల మీదుగా త్యాగరాయ గానసభ కళాక్షేత్రం నందు అందజేశారు. రికార్డు అందుకున్న అనంతరం విశ్వామిత్ర చౌహాన్ హైదరాబాదు నుండి తిరుగు ప్రయాణంలో చౌటుప్పల్ మార్గ మధ్యలో మహాత్మా గాంధీ దేవాలయంలో మహాత్ముని దర్శించుకకొని 1052వ కద%శీ%బ మొక్కను చౌహాన్ నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చారి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం చిన్నారి విశ్వామిత్రను మహాత్మా గాంధీ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాశీస్సులు అందజేశారు.

# నాయుడుపేటలో ఘనంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు..






**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** మండల పరిధిలోని నాయుడుపేట గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ను రెపరెపలాడేలా కృషి చేస్తామని టిడిపి నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు చిట్టి రామవరం తండా పరిధిలో ఇల్లు లేని పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు జాబితాలో పేర్లు రాలేదని సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. 11వ వార్డులో నిజమైన పేదవారికి ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలో తీవ్రమైన అన్యాయం జరిగిందని, గ్రామసభలో అర్హుల జాబితాలో పేర్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. అర్హుల జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ వారిని పక్కనపెట్టి అనార్హులకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయిస్తున్నారని 11వ వార్డులో రాజకీయ పలుకుబడితో అండ దండతో నేను చెప్పింది వేదం అని. అర్హత లేకపోయినా అనార్హులకు ఇల్లులు కేటాయించడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు నిజమైన అర్హత ఉన్న గ్రామ సభలో పేర్లు ఉన్న పేదవారికి ఇల్లులు కేటాయించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు అందరం కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ హర్జ నాయక్, ఇస్లావత్ ధర్మ నాయక్, సి హెచ్ స్వర్ణ, బానోత్ కరుణ,ఇస్లావత్ సక్రి, బానోత్ లక్ష్మి, గుగులోత్ తులసి, ఇస్లావత్ మహేశ్వరి, అంగోత్ విజయ, ఆలకుంట రమణ, గుగులోత్ లక్ష్మి పాల్గొన్నారు.

# గండుగులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్‌కు అంతరాయం –ఏ ఈ రమేష్..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -** గండగులుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గండుగులపల్లి, దురదపాడు, రెడ్యాలపాడు, కేయం గూడెం, జారే గుంపు, గ్రామాల పరిధిలోని విద్యుత్ సరఫరాకు సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని గండుగులపల్లి ట్రాన్స్ కో ఏఈ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలోనే 33 కెవి మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఆ ప్రాంత విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

# ఘనంగా ఏపీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**చండ్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు చండ్రుగొండ మండల టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు 75 జన్మదినాన్ని పురస్కరించుకొని చండ్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ భారీ కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కోదుమూరి సత్యనారాయణ, బి విజయలక్ష్మి, కిలారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచ లో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచ జ్యోతి నగర్ లో చావ సత్యనారాయణ నూతనంగా నిర్మించిన గృహానికి ప్రవేశ మహోత్సవంలో కొత్వాల పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచ నివాసి ఎన్ఎండిసి ఉద్యోగి ఆకుల అప్పారావు కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి ఉపాధ్యాయుడు రమణ కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకల్లో కొత్వాల పాల్గొని ఆశీర్వదించారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం నివాసి నిమ్మల నగేష్ కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కాపా శ్రీనివాసరావు, కుమ్మరికుంట్ల నాగా, చావా సురేష్, లోగాని రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన చెరువుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆదివారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ పరిధిలోని కృష్ణమ్మ చెరువు, ముసలి బంధం, నాయుడుపేట గ్రామంలోని చింతలచెరువు, గున్నేపల్లిలోని కుమ్మరి కుంట, ముష్టిబండ లోని నల్లచెరువు, ఆకినేపల్లిలోని గంగాధరుడు కుంట, దమ్మపేట లోని పేరంటాళ్ల చెరువు, లింగాలపల్లి లోని మల్లెపూల వాగు పైన చెక్ డేమ్ చెరువుల అభివృద్ధి కోసం శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులలో కుంటలలో ఉన్న నీరు రైతుల వ్యవసాయానికి ఉపయోగపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చెరువులో కుంటల అభివృద్ధి కోసం , మరమ్మతుల కోసం రూ 42 లక్షల వ్యయంతో అభివృద్ధిని చేపట్టనున్నామని ఆయన ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు





**ఇల్లదు సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణంలోని స్థానిక కోర్ట్ ఏరియాలో ఉన్న సిఎస్ఐ చర్చిలో తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రేవా. జాన్ బాబురావు మాట్లాడుతూ ఈస్టర్ పండుగ క్రైస్తవులకు ఎంతో ముఖ్యమైన పండుగని, ప్రపంచంలోని క్రైస్తవులు అందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని, బైబిల్ ప్రకారం గుడ్ ఫ్రైడే రోజున సిలువ వేసిన మూడో రోజున ఆదివారం పునరుద్దాన అయిన ఈ రోజున మరణాన్ని జయించిన లేచిన అతి పవిత్రమైన ఈ రోజు ఈస్టర్ యావత్ ప్రపంచమంతా పండుగ చేసుకుంటుందని ఆయన అన్నారు. తాను మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజు నుండి 40 రోజుల వరకు యేసుక్రీస్తు ఈ భూమి మీద సంతరించి సంచరించినాడు. వందలాది మందికి దర్శనమిస్తూ శిష్యులను ఆశీర్వదించి ఆపై సకల లోకానికి రక్షణ సువార్తను చాటమని తన శిష్యులకు చెప్పి స్వర్గరోహున అయినాడు కొన్ని ప్రాంతాలలో హెూలీ వీక్స్ లోని అన్ని రోజులను వేడుకగా నిర్వహిస్తారని మన ప్రాంతంలో ఎక్కువగా మట్టల ఆదివారము, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండగ చేసుకుంటారని అలాగే 40 రోజుల నుంచి ఉపవాస దీక్షలో ఉన్న క్రైస్తవులు శనివారంతో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్ జాన్ బాబురావు, సెక్రెటరీ తోకల ఏసురత్నం, ట్రెజరర్ జయరాజ్, డి నవీన్, వి నవీన్, ఏలియా, భాగ్య, దారతి, సుకన్య, యూత్, సంఘ పెద్దలు సంఘం పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడండి : పొనిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణంలో చాల విలువైన ప్రభుత్వ భూములను కొందరు అమ్ముకుంటున్న స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో శ్రీనగర్ కాలనీలో జరిగిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతు పాల్వంచ పట్టణంలో సుమారు వందల కోట్ల విలువైన 5,6 వందల ఎకరాల ప్రభుత్వ భూములు కేవలం రెవెన్యూ కార్యాలయంలో పేపర్ల మీద తప్ప భౌతికంగా లేవన్నారు. గతం లో రెవెన్యూ శాఖ వారు ప్రభుత్వ భూములు కాపాడాలనే ఉద్దేశం తో ఒక అధికారి పాల్వంచ ప్రభుత్వ భూములను సర్వే చేయించి వాటి అన్నిటికి ప్రభుత్వ ధనంతో పెన్సింగ్ వేసి ప్రభుత్వ స్థలం అని బోర్డు లు కూడ పెట్టారని కానీ సదరు అధికారిని వెంటనే పాల్వంచ నుండి బదిలీ చేసారన్నారు. ఆ తరువాత ప్రభుత్వ భూమిలో పాతిన బోర్డులు, పెన్సింగ్‌ను కొందరు తొలగించారని, వారి మీద స్థానిక రెవెన్యూ శాఖ వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాల ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఈ విషయంలో సార్లు అధికారాలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. పాల్వంచ లో రాజా వారి చేపల చెరువు సినిమా ను తలపించే విధంగా భూములు మాయమౌతున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు. పాల్వంచ లో గతం లో పరిపాలించిన కాంగ్రెస్, తెరాస ప్రభుత్వ హయం లో అధికారుల సహాయం లో ప్రభుత్వ భూములు మొత్తం వేరొక సర్వే నెంబర్ వేసి రిజిస్టేషన్ లు చేసి అమ్ముకున్నారని ఆరోపించారు. కొత్తగూడెం సబ్ రిజిస్టర్ గతం లో పని చేసిన వారు ప్రస్తుతం పని చేస్తున్న వారి పై రిజిస్టేషన్ కార్యాలయం వద్ద ఎలాంటి భూములకైనా రిజిస్టేషన్ చేయించే ఏజెంట్ల మీద విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. కొంత మంది ఘనులు పాల్వంచ లో ముఖ్యంగా 999, 817, 444, 727 లాంటి సర్వే నెంబరులో 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, స్థానిక తహశీల్దార్ సర్వే చేసి రిపోర్ట్ ఇచ్చారని కానీ అది కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయన్నారు. ఆ భూములు మొత్తం అమ్ముకున్న పట్టించుకోని అధికారులు పాల్వంచ నవభారత్ లో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు444 సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి ప్లాట్లు చేసి అమ్ముతుంటే అధికారులు మాత్రం ఆ స్థల ల జోలికి పోవకపోవడం చాల అనుమానాలకు తావు ఇస్తుందన్నారు. ప్రభుత్వ భూములకు రిజిస్టేషన్ చేసిన రిజిస్టేషన్ అధికారుల మీద మరియు వారికీ సహకరించిన మున్సిపల్ అధికారుల మీద విచారణ జరపాలి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో భట్టు నరేష్, మాదారపు లక్ష్మణ్, ధరావత్ నరేష్, మాలోత్ ప్రశాంత్, పవన్, కిరణ్, కిట్టు, భట్టు అశోక్, రెడ్డిలు పాల్గొన్నారు

# చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని సులానగర్ ఆర్ సిఎం చర్చిలో ఫాదర్ మార్నేని అర్లయ్య ఆధ్వర్యంలో, పెంతే కోస్తూ చర్చిలో పాస్టర్ రామచందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. దేవాలయంలో ఫాదర్ మార్నేని అర్లయ్య ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ వాక్యాన్ని బోధిస్తూ నేడు ఏసు క్రీస్తు సమాధి నుంచి సజీవుడై పునరుత్థానం చెందిన దినం అని, హింస ద్వేషాలు మరణాన్ని ఇస్తాయి, ప్రేమా, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయని, ఇది నిరూపించడానికె సమాధి నుంచి సజీవుడై తిరిగి వచ్చాడు క్రీస్తు అని అన్నారు. అనంతరం చర్చిలో కేక్ కట్ చేసి కొవ్వొత్తులు వెలిగిస్తూ భక్తులు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఈస్టర్ ఫుడ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చర్చి యూత్ కర్లపూడి సామ్యేల్, చింతమల్ల వీరస్వామి, అంతోటి రాకేష్, వల్లాల రవీందర్, దామర్ల శశి, మెట్టు రాజేష్, బల్లెం థామస్, గండమల్ల విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలి పాషా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ టాకీస్ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు గడ్డిపాటి సత్యం భారీ కేక్ ను కట్ చేసి ఏపీ సీఎం చంద్రబాబు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు భోగి సత్యం,బీసీ సంఘం నాయకుడు బంధం శ్రీనివాసరావు, మధుసూదన రావు,నాగరాజు, పామర్తి సర్వేశ్వరరావు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**చంద్రుగొండ, సూర్య మేజర్ న్యూస్)–** వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్ పి గ్యాస్) డీలర్ తుమ్మలపల్లి సురేష్, ప్రభావతి, దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ వెడ్స్ ప్రశాంతి, వివాహ వేడుక 18వ తేదీన హైదరాబాదులో నిర్వహించగా ఆదివారం అయ్యన్నపాలెం లక్ష్యా గార్డెన్‌లో వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా రైతు సంఘం గురించి మాజీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు రవితేజ, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, కిరణ్ రెడ్డి, మనోహర్, మెకానిక్ చారి, బుంగ శ్రీను, వెంకటేశ్వర్లు, షబ్బీర్, కృష్ణవేణి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి– ఎమ్మెల్యే , కలెక్టర్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుంటే ఉపయోగకరమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధరతో పాటు, క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తుందని తెలిపారు. దళారులను నమ్మితే రైతులు మోసపోతారని సూచించారు. ఎక్కువ దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. వరితో పాటు ఇతర రోగులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, ఏడిఏ, ఏఓ అన్నపూర్ణ, సొసైటీ కార్యదర్శి పొన్నోజు ప్రేమాచారి, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో వికెడివి విద్యార్థుల ప్రతిభ




అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్) – జెఇఇ మెయిన్ 2025 ఫలితాలలో అశ్వారావుపేట వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. ఎన్ఐటి ప్రవేశాలకు జాతీయ స్థాయిలో రెండు విడతలుగా పరీక్షలు నిర్వహించగా విడుదల అయిన తాజా ఫలితాల్లో కోటగిరి ప్రదీప్ కుమారుడు షన్ముఖ సాయి 330వ ర్యాంక్, కొచ్చర్ల వెంకటేశ్వరరావు కుమారుడు భగత్ 5191వ ర్యాంక్ సాధించి దేశంలో అత్యుత్తమ స్థాయిలో అందించే ఎన్ఐటిలో ప్రవేశాలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.

## వాటర్ ప్యూరిటిను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) – మండల కేంద్రం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం వారికి స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫెయిర్‌ను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఆదివారం హెల్త్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే జారె వైద్యశాలకు వచ్చు రోగుల కోసం ఏర్పాటు చేసిన ప్యూరిటిను స్థానిక సిబ్బందితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ రాధా రుక్మిణి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాయం లక్ష్మీనారాయణ చందా రాఘవులు పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు వీసం సత్యనారాయణ, మండల నాయకులు ఆవుదొడ్డి శ్రీనివాస్, శ్రావణ్, దేగల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెంలోని రుద్రంపూర్ ప్రభుత్వ ఐటిఐలో 2004–2006 ఎలక్ట్రీషియన్ ట్రేడ్ చవుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనములో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. రమేష్, రిటైర్డ్ అయిన సి హెచ్ స్వామినాధం లను విద్యార్థులు పూల మాలతో సత్కరించి, శాలువా, మెమోంటో లతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రభుత్వఐటిఐ లో చదువుకుని ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన సింగరేణి, జెన్కో, ప్రభుత్వ, ఇతర ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులందరికీ ఐటిఐ ప్రిన్సిపాల్ రమేష్, సి హెచ్ . స్వామినాధం మెమోంటో లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత ఐటిఐ కళాశాల సిబ్బంది రవి (ఎలక్ట్రికల్), రాము (మెకానికల్), పూర్వ విద్యార్థులు హాజరు అయ్యారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండలంలో ఆదివారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.మాచిన పేట గ్రామంలో లాకావత్ గంగులు రాంబాయి ల కుమార్తె పూజిత స్వామి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం గుండెపుడి యల్లంకి గార్డెన్స్ లో ఉడతా వెంకటేశ్వరరావు సుజాత దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ ఐశ్వర్య వివాహ వేడుకకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు),ఓబీసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నర్సింహారావు, నాగ సీతారాములు, జూలూరు పాడు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు, పొన్నేకంటి సతీష్, ఓబిసి నాయకులు బొబ్బాల వెంకట్ యాదవ్, కొదుమూరి శ్రీనివాసరావు, ముత్తినేని గోపి, రామిశెట్టి నాగేశ్వరావు, లేళ్ల గోపాల్ రెడ్డి, లచ్చునాయక్, కొలిపాక వెంకటేశ్వర్లు, మండె శ్రీను, రవీందర్, సాయిచంద్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం




### ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్యలు అన్నారు. భూభారతి (భూమి హక్కుల రికార్డు చట్టం:– 2025 పై ఆదివారం టేకులపల్లి తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో మాట్లాడారు. టేకులపల్లి మండలం 36 గ్రామ పంచాయతీలతో 134 హ్యాబిటేషన్ లు కలిగిఉన్నాయని .ప్రజల కోసం ప్రత్యేకించి, రైతులకు వారి భూములకు సంబంధించి ఏదైనా వివాదాలు ,భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. భూభారతి పోర్టల్ లో చేసి అనేక సమస్యలను, భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని అన్నారు. దరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డులలో వాటిని సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై ఆర్జీలు అందించవచ్చని సూచించారు. దరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే ,సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసే అవకాశం కూడా ఉందన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని ,భావిస్తే ఆర్జితుడు, అక్కడ రూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ వేసుకోవచ్చని తెలిపారు. భూ భారతి ద్వారా కింది స్థాయి అధికారులకు, కూడా సంబంధించిన చిన్నచిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. ధరణి లో సవరణకు, సమస్యల పరిష్కారానికి కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున, వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని గుర్తు చేశారు. దరణిలో సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 13 మాడ్యూల్స్ ఉండటంవల్ల , ఇబ్బందులు పడేవారని భూభారతిలో కేవలం నాలుగు మాడ్యూల్స్ మాత్రమే ఉండి ,సులభమైన పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, ఇదివరకటి ధరణిలో ఇలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టంలోని సెక్షన్లు వాటి వివరాలపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో అపీల్ వ్యవస్థ ఉందని, అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన ఆధార్ తరహాలో భూధార్ సంఖ్యను కేటాయిస్తారని తెలిపారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. భూ వివరాలతో పాటు భూమి హద్దులతో కూడిన సర్వే మ్యాప్ పట్టా పా స్ పుస్తకానికి చేయబడుతుందని సూచించారు.భూభారతి చట్టంలో ఇంకా ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై రైతులు సలహాలు, సూచనలు చేయవచ్చని సూచించారు. మండల పరిధిలోని ఇనాంభూములు, తదితర భూములకు సంబంధించి 8581 దరఖాస్తులు రైతులు సాదా బైనా మా కింద దరఖాస్తు పెట్టుకున్నట్లు తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలిస్తామని తెలిపారు.ఈ సదస్సులో బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, ఆర్డీవో మధు, మండల తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీందర్ రావు, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్లో ఎటువంటి తప్పిదాలు లేకుండా మంజూరి చేయాలి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం, ప్రభుత్వ పథకాలు, గతంలో సర్వే జరిగి ఆగిపోయిన పోడు భూముల పట్టాల ఆన్లైన్లో ఎటువంటి తప్పిదాలు లేకుండా మంజూరు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ కలెక్టర్‌ను ఆదివారం కోరారు.ఇందిరమ్మ ఇండ్లు,పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు, కార్యరూపం దాల్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా, ఇందిరమ్మ కమిటీల ద్వారా సిఫారసు చేయబడిన ,లబ్ధిదారుల ఎంపిక జనాభా ప్రతిపాదికన అర్హులైనటువంటి నిరుపేదలకు లబ్ధి చేకూరేలా జాబితాను ఆన్లైన్లో ఎటువంటి తప్పిదాలు లేకుండా మంజూరి చేయగలరనికోరారు.రేషన్ కార్డులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభల ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలందరికి పారదర్శకంగా రేషన్ కార్డులు మంజూరి చేయవలని,రాజీవ్ యువ వికాసం,యువతకు స్వయం ఉపాధి కల్పించుటకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఆర్థిక సహాయం అందించుటకుగాను రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకం కొరకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న యువతకు సకాలంలో లబ్ధి చేకూరేలా అధికారులను ఆదేశించవలసిందిగా,పోడు భూముల పట్టాలు,గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన పోడు భూముల సర్వేలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల ,బిట్ల వారీగా సర్వే చేసి కొంతమంది రైతులకి మొదటి బిట్లు మాత్రమే ఆన్లైన్ చేయగా, వారికి మొదటి బిట్టుకి సంబంధించిన పట్టాలు మాత్రమే రావడం జరిగిందని, ఇది ఇలా ఉండగా ప్రస్తుతం ప్రభుత్వం అందించే పెట్టుబడి ఫలాలు (రైతుబంధు), బ్యాంకు రుణం, యజమాని మరణానంతరం కుటుంబానికి లభించే రైతు బీమా, గిరివికాస్ మొదలగు పథకాలు 100% అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వం ప్రజల మన్నన కోల్పోయింది..

-ఇది మాటల ప్రభుత్వం..చాతల ప్రభుత్వం కాదు...
-రైతు కన్నీళ్లు సీయం కు పట్టడం లేదు
-పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేలు చెల్లించాలి
-ముగ్గురు మంత్రులున్నా ప్రయోజనం శూన్యం
-కమ్యూనిస్టులు నిర్వీర్యం అయ్యారు...
-ఖమ్మం లో మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 20:-**
కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్పా చాతల ప్రభుత్వం కాదు.. రాష్ట్రంలో పాలన పడకేసింది.... ప్రజల బాగోగులు గురించి పట్టించుకునే దిక్కు లేకుండా పోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రేవంత్ సర్కార్ పై ఫైర్ అయ్యారు. ఆదివారం ఖమ్మం వచ్చిన ఆమె ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇంటి లో మీడియా తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మన్ననలు కోల్పోయిందన్నారు. ఈ ప్రభుత్వ ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. సీయం చెప్పిన ఏ ఒక్క పని అమలు చేయలేదన్నారు. రైతుభరోసా ఇంకా పూర్తి కాలేదన్నారు. రుణ మాఫీ కి దిక్కే లేదన్నారు. రుణమాఫీ సంపూర్ణం చేశామని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు.ప్రతిపక్ష పాత్రను క్రియాశీలకంగా పోషిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీని ఎంకరేజ్ చేయాలన్నారు.సీయం ఎక్కడున్నా సొంత పార్టీ అగ్రనేతలపై కేసులు పెట్టినా స్పందించలేదన్నారు. రాష్ట్రంలో అకాల వానలు పడి పంట నష్టపోయి రైతులు అవస్థ పడుతుంటే సీయం కానీ మంత్రులు కానీ కనీసం స్పందించడం లేదని అన్నారు.





రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ. 20 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పరిహారం చెల్లించాలన్నారు. అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ధాన్యం తడిసి రైతులు ఇబ్బంది పడుతుంటే కనీసం పట్టించుకోవడం లేదన్నారు.

రాష్ట్రంలో వనలకు పంటలు తడిసి రైతులు కన్నీళ్లు కారుస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ధ్వజమెత్తారు.ఇంత జరిగినా నేటికీ ఒక్క రివ్యూ జరగలేదన్నారు. డిప్యూటీ సీయం అంటే ఎంత బాధ్యత.. ఆలోచన ఉండాలని అన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చాలాయించుకుంటున్నారు తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఖమ్మం జిల్లా అంటే కమ్యూనిస్టుల జిల్లా అని పేరుందని, ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు కూడా ప్రశ్నించకపోవడంతో కమ్యూనిజం మీద నమ్మకం సన్నగిల్లిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న కమ్యూనిస్టు పెద్దలు ప్రభుత్వం లో భాగస్వామ్యం కావడం వల్లనే ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదా? అని అన్నారు.

**జనజాతర వరంగల్ సభ**

27న జరగబోతున్న వరంగల్ సభ జన జాతరను తలపించబోతుందని కవిత అన్నారు. బీ ఆర్ ఎస్ సభతో తెలంగాణా లో ఒక ఉత్సాహ వాతావరణం ఉందన్నారు. తెలంగాణా జన జాతర.. ఇది మన జాతర అని ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి లక్షలాదిగా తరలి రాబోతున్నారని కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ,ఎమ్మెల్సీ తాత మధు ,మాజీ ఎమ్మెల్యేలు మదర్ లాల్ ,బానోతు హరిప్రియ ,చంద్రావతి మొదలవారు పాల్గొన్నారు

# పాలకేంద్రం కాదు.... విష కేంద్రం......

-పాల డబ్బాల్లో ఈగలు, దోమలు..,-ఇదీ సత్తుపల్లి పాలకేంద్రం తీరు,తెన్ను.
-కేంద్రం చుట్టూ పందులు, ఎలుకల స్వైర విహారం..
-అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా పాల కేంద్రం పరిసరాలు..

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
పాలకేంద్రం అంటే పాలులా తెల్లగా,శుభ్రంగా ఉండాలి.. కానీ సత్తుపల్లి పాలకేంద్రం అందుకు పూర్తి భిన్నంగా మారింది.. రోజుకు వందల మంది రైతుల నుంచి సేకరిస్తున్న పాలు ఖమ్మం తరలించి ప్యాకెటుల్లగా మార్చి తిరిగి మార్కెట్ కు విడుదల చేస్తున్నారు... ఈ నేపథ్యంలో ప్రజలను ఆకర్షించే విధంగా ఉండాల్సిన పాల కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.. రైతుల నుంచి సేకరిస్తున్న పాల డబ్బాలో ఈగలు, దోమలు కనిపిస్తుంటే మరోవైపు పందులు, ఎలుకలు స్వైర విహారం చేస్తున్నాయి.. ఇదిలా ఉండగా ఈ ప్రదేశం అసాంఘిక కార్యకలాపాలం నిలయంగా మారిందని సమీప కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.. చాలామంది బహిర్భూమికి కూడా ఈ ప్రదేశాన్ని వాడుకుంటునట్లుగా ఆరోపణలు వస్తున్నాయి.. కూలింగ్ మిషనరీ చూస్తే తుప్పు పట్టి వామ్మో అనేలా మారింది.. ఆలన, పాలన లేక





పాలకేంద్రం పరిసరాలు చెట్లతో నిండుకుని పాములు సంచరిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నాయి.. దూర దృష్టితో దివంగత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కావాల్సినంత ప్రదేశం పాలకేంద్రం కోసం కేటాయించారు.. పాల కేంద్రం ఉద్యోగుల కోసం క్వార్టర్స్ కూడా నిర్మించారు.. ఉద్యోగులు లేనందున ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరి విషసర్పాలకు నిలయంగా మారినట్లుగా సమీప కుటుంబాలు వాపోతున్నాయి. .. పరిసరాలు అడవిని తలపించే విధంగా మారాయి.. ఈ పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగం ఒకసారి వచ్చి చూసి వెళితే బాగుంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు..

# వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణ పట్ల నిరసన ర్యాలీ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ముస్లిం వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా స్థానిక సుభాష్ చంద్రబోస్ సెంటర్ వద్ద సీపిఎం, ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించడం ద్వారా బీజేపీ ప్రభుత్వ ఆర్ఎస్ఎస్ భావాలు బయట పడ్డాయన్నారు. ముస్లిం సోదరుల సంక్షేమం దృష్ట్యా వక్ఫ్ బోర్డు సవరణ తగదన్నారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ భారత దేశం లౌకిక రాజ్యమని ఈ దేశంలో అన్ని మతాలవారు సమానమన్నారు. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ముస్లిం సంఘ నాయకులు మజీద్ మొలిసా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్ట సవరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపిఎం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు



కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, పిల్లలమర్రి వెంకట అప్పారావు, , కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్, బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, గండు సైదులు, యేసుపొగు బాబు, ముస్లిం నాయకులు బుజ్జి, ఎస్.కె మౌలాలి, ఎస్ కె సిలార్, ఎస్ కే బాబు, ఎస్.కె మదర్ సాహెబ్, ఎస్కే జమీల్, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే పోయింది

-వచ్చేది బి ఆర్ ఎస్ పాలనే
-లింగాల సభలోఎమ్మెల్సీ కవిత మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 20 :**



మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన దేవరపల్లి నాగ ప్రసాద్ అరుణ దంపతుల కుమారుడు పట్టాభిరామ్ నూతన గృహప్రవేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం మండలంలో నలుమూలల ఆమెకు ఘన స్వాగతం పలికారు ఇది ఇలా ఉండగా ఆమె నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు అందులో భాగంగా స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అలానే కాకుండా ఎమ్మెల్సీ కవిత మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బి ఆర్ ఎస్ పార్టీతోనే పోయిందని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని వారు ఎద్దేవసేశారు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన లేకపోవడం వల్ల తెలంగాణ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆమె అన్నారు ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతన్నలు గోడు పట్టించుకున్న దాఖలాలు లేవు అని వారు విమర్శించారు రాబోయే కాలంలో మరల బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె జోష్యం చెప్పారు అంతేకాక ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు పరచలేదని ఆమె దుయ్య పట్టారు తులం బంగారం సంగతేమాయే అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు రాజ్యసభ సభ్యులు వద్దురాజు రవిచంద్ర సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండల బిఆర్ఎస్ పార్టీ పాలెపు రామారావు మాజీ ఎంపీపీ వీరవల్లి రఘు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ దేవరపల్లి భాస్కరరావు దేవరపల్లి నాగప్రసాద్ అరుణ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా.....

**– స్నేహితుడి కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... మరణించిన మిత్రుని కుటుంబానికి సహచర మిత్రులు అండగా నిలిచి స్నేహ ధర్మం పాటించారు. చిన్న నాటి మిత్రుడు అకాల మరణంతో సహచర మిత్రులు దిగ్భ్రాంతి చెంది విచారం వ్యక్తం చేశారు. జడ్పీఎస్ స్కూల్లో 1996 – 97 పదవ తరగతి చదువుకున్న పెనుబల్లి మండలం అగ్రహారం గ్రామానికి చెందిన గొల్లమందల వెంకటేశ్వరరావు కిడ్నీ సంబంధింత వ్యాధితో కన్నుమూశాడు. సహచర పోటీ మిత్రులు గొల్లమందల వెంకటేశ్వరరావు కుటుంబానికి కుమారుడు పవన్ కళ్యాణ్, కుమార్తె స్వాతి లకు అండగా ఉంటామని భరోసాని కల్పించారు. తమ వంతు సాయంగా మిత్రులు ఈశ్వర్, కోటా శ్రీనివాస రావు, షేక్ బాజీ, వెంకటాచారి, మంద వెంకటేష్, గొల్లమందల వెంకటేశ్వరరావు ఇతర గ్రూపు మిత్రుల ద్వారా సేకరించిన రూ. 36,700 లు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.

# వల్లభి చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ




ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :– ముదిగొండ మండల పరిధిలోని వల్లభి అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్ పోస్ట్ ను అసిస్టెంట్ కలెక్టర్ ఖ మ్మం పి. శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వల్లభి బోర్డర్ చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది మరియు మార్కెటింగ్ సిబ్బంది రెంటాల నాగరాజుని వివరాలు అడిగి చెక్ పోస్ట్ నందు వాహన తనిఖీ రికార్డులు పరిశీలించి వారిని అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వైపు ఎలాంటి వాహనాలు రాకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బంది కి పలు సూచనలు ఇచ్చారు.

# ఘనంగా ఎపి సిఎం సిబిఎన్ పుట్టినరోజు వేడుకలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పెనుబల్లి మండల తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చలసాని ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో కేకును కత్తిరించి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంటి శ్రీనివాసులు, హనుమాన్ సాంబశివరావు, కల్లూరు రామారావు,తుమ్మలపల్లి రాజేశ్వరరావు, టైలర్ బాబు, చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు

**–తక్కువ ఖర్చుతో అధిక ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత**

**–మధిర మండలంలో ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాం నిర్మాణం, రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సి.ఎం.**







మధిర సూర్య మేజర్ న్యూస్

చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మధిర మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. సందర్భంగా సిరిపురం గ్రామ శివారులో ఉప ముఖ్యమంత్రిని మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికి దారి వెంట పూల వర్షం కురిపిస్తూ మహిళలు తమ అభిమానాన్నిచాటు కున్నారు.సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 6 కోట్ల 85 లక్షలతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, 10 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మధిర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ భవన నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మహాదేవపురం గ్రామంలో సుమారు 952 ఎకరా లకు సాగునీరు అందించేందుకు 12 కోట్ల 14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహాదేవాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిం చి, రాయపట్నం గ్రామంలో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మునిసిపాలిటీ 3వ వార్డు, అంబారుపేటలో మధిర నుండి ములుగుమాడు వయా నిదానపురం వరకు ఉన్న రహదారిని 25 కోట్ల అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేయుటకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే దిశగా వైరా నదిపై 6 కోట్ల 85 లక్షలతో చెక్ డ్యాం నిర్మిస్తున్నామని, చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ వృద్ధికి దోహద పడతాయని, వేసవి, చలి కాలంలో భూగర్భ జలాల కొరత తగ్గిపోతుందని అన్నారు. చెక్ డాం పైన 3 చిన్న ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, చెక్ డ్యాం నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్ 1.5 కిలో మీటర్ల వరకు ఉంటుందని, చిన్న ఎత్తిపోతల పథకాలకు సంవత్సరం పాటు నీరు అందుబాటులో ఉంటుందని, నది గర్భం సమీపంలో గల గ్రామాలలో భూగర్భ జలాలు అధికంగా పెరుగుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి ఖర్చు చేసినప్పటికీ ఆయకట్టు సృష్టించడంలో వైఫల్యం చెందిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో కూడుకున్న పనులు చేపట్టి అధిక ఆయకట్టు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సమాంతరంగా చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కార్పోరేట్ కు దీటుగా మన పిల్లలు చదువుకో వాలని యంగ్ ఇండియాసమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, మొదటి దశలో నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రైతుల సంక్షేమం దిశగా రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు బీమా, ఉచిత విద్యుత్ కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని అన్నారు.మహిళలను సంపన్నులుగా చేసే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పనులు చేపట్టామని, ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు, మండలాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటు, రైస్ మిల్లులో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఖమ్మం సిఇ ఓ.వి. రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఇరిగేషన్ కల్లూరు సర్కిల్ ఎస్ఇ జి.వాసంతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ మధిర డివిజన్ ఇఇ సి.హెచ్. రామకృష్ణ, మధిర డిఇఇ వి. నాగ బ్రహ్మయ్య, సిరిపురం ఏఇఇ బి.శివ సాగర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

**ఈ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం**






మధిర, సూర్య మేజర్ న్యూస్: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిపారు. ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత పార్టీ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి చంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానికంగా ఉన్న అనాథ శరణాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రామనాథం మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని అన్నారు. 2047 విషన్ పేరుతో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి జరుగుతుందని, హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్ అని చెప్పుకునేవారు.. నేడు మాత్రం ఐటిసిటీ కోసం మాట్లాడుకుంటున్నారని అన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో మొత్తం 41 వేల టిడిపి సభ్యత నమోదు విజయ వంతంగా పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. సభ్యత నమోదు కార్యక్రమంలో ఖమ్మం పట్టణం మొదటి స్థానంలో ఉంటే మధిర నియోజకవర్గం రెండవ స్థానాల్లో ఉన్నట్లు ఆయన తెలిపారు. సభ్యత నమోదులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మారేదు పుల్లారావు వేమూరి సునీల్ కుమార్, చెరుకూరి కృష్ణారావు మహిళా తెలుగుదేశం కార్యకర్తలు వేమూరు రాణి, కోనేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలు పొందాలి

-ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి ఆదుకోవాలి

-పరిదికి మించి వైద్యం చేయొద్దు.....

-గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి....,- గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల....







ఖమ్మం సూర్య రూరల్ న్యూస్

ఖమ్మం ఏప్రిల్20:గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే అందించి ప్రజల మన్ననలు పొందాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం రూరల్ మండల పరిధిలోని మారమ్మ తల్లి దేవాలయం వద్ద గల ఫంక్షన్ హాల్ లో రూరల్ మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం15వ మహాసభ మండల అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు గ్రామాలలో ఉండి ప్రాథమిక వైద్యం చేసుకుని జీవించే గ్రామీణ వైద్యులందరికీ ప్రభుత్వం పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య పథకాలలో గ్రామీణ వైద్యులకు అవకాశం కల్పించాలన్నారు. పల్లెలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సీజనల్గా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, నాయకులు పెద్ద భాస్కర్,వెంకటేశ్వర్లు, నరసింహారావు పాల్గొన్నారు.

# రాగమయి మాకు రక్షణ కల్పించలేరా?

-కలెక్టర్ మాపై కరుణ చూపలేడా?

-అద్దె భవనంలో ఇంకెన్నాళ్ళి అవస్థలు

-కనీస సౌకర్యాలు లేక తప్పని ఇక్కట్లు

-శిలాఫలకానికే పరిమితమైన "స్త్రీ శక్తి భవనము"

-మా గోడు ఆలకించండి అంటున్న మహిళామణులు





తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

గాలి,వెలుతురే కాదు..వర్షం పడితే నీరు,ఎండ కాస్తే భానుడి కిరణాలు.ఆ భవనంలోకి దారాళంగా వస్తాయి.అదేంది ఆ భవనానికి పైన కప్పు..గోడలు లేవనుకుంటే పప్పులో కాలేసినట్లే.ఇది ఎక్కడో కాదు,ఖమ్మం జిల్లా తల్లాడ మండలం లోని శ్రీలక్ష్మి మహిళా సమాఖ్య కార్యక లాపాలు సాగిస్తున్న అద్దె భవనం దుస్థితి.పెచ్చులు ఊడి పడే శ్లాబులు,పెంకులు కూలేందుకు సిద్ధంగా ఉన్న గోడలు,వర్షం వస్తే రొచ్చురొచ్చుగా మారే గదుల్లోనే ఉద్యోగులు భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకు వస్తుందోననే ఆందోళనల మధ్య ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.కాలం చెల్లిన భవనాల్లోనే ప్రభుత్వ కార్యాల యాలు కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడ ంలేదన్న విమర్శలు ఉద్యోగుల నుంచి వస్తున్నాయి. ఒకవైపు మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.పేదింటి పడత ులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా వడివడిగా అడుగులు వేస్తోం ది.అతివల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇవ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వివిధ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేసో_ింది.జిల్లాల్లో వివిధ సంక్షేమ పథకాల కింద మహిళా లబ్ధిదారుల సంఖ్యను పెంచేందుకు నిరంతరం కలెక్టర్లను అప్రమత్తం చేస్తోంది.మహిళల జీవితాల్లో వెలుగులు నింపే కార్యాలయానికే వెలుగు కొరవడింది.జిల్లాలో 19 మండలాల్లో మహిళా సమైక్యలకు ప్రతిష్టమైన బిల్డిం గులు ఉన్న తల్లాడ మండలంలోని మహిళా మణులు ఏం పాపం చేశారో ఏమోగానీ 2017 సంవత్సరంలో సాక్షాత్ తుమ్మల నాగేశ్వరరావు చేతులు మీదుగా జాతీయ రహదారి వెంట ఉన్న సర్వేనెంబర్ 829/అ లోని 0.17 కుంటల ప్రభుత్వ భూమిలో స్త్రీ శక్తి భవనానికి సుమారు 25 లక్షల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టు నేటికీ స్త్రీ శక్తి భవనం శిలాఫలకంకే పరిమితమైంది.సుమారు 1345 గ్రూపులు,48 మంది యానిమేటర్లు, ఏడుగురు సీసీలు, అకౌంటెంట్,ఏ .పీ.ఎంతో అనిత్యం మహిళల రాకపోకలతో రద్దీగా ఉండే శ్రీలక్ష్మి మహిళా సమైక్య కార్యకలాపాలు శిథిలావస్థకు చేరిన అద్దె భవనంలో నిర్వహించటం,ఈ భవనములో సరైన త్రాగునీటి వసతి, మూత్రశాలలు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక సంక్షేమ పథకాలను డ్వాక్రా సంఘాల ద్వారా ప్రవేశపెడుతున్న ప్రభుత్వం మండలంలోని మహిళలకు శాశ్వతమైన సొంత భవనాన్ని నిర్మించాలని,గత ప్రభుత్వ హయాంలో శిలాఫలకానికే పరిమితమైన స్త్రీ శక్తి భవన నిర్మాణాన్ని స్థానిక మహిళా శాసన సభ్యు రాలు అయినా మట్టా రాగమయిదయానంద్ కూడా చొరవ చూపి నిధులు కేటాయించి ఆచరణలో పెట్టాలని మండలంలోని మహిళలు కోరుతున్నారు.

# ఆర్ జె సి కృష్ణకు కల్వకుంట్ల కవిత పరామర్శ..





ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకు ంట్ల కవిత ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూ దన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి కాలి గాయం నుండి కోలుకుంటున్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసి కృష్ణ ని పరామర్శించడం జరిగింది. వారు పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్న అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, బానోతు చంద్రావతి, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదలోపురం మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో సమస్యలు పరిశీలించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఏదోలాపురం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 40 కాలనీలో ఉండగా అందులో అనేక సమస్యలు నెలకొన్న అని వాటిని తక్షణమే పరిశీలించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి ఉద్యోగ జేఏసీ వినతి పత్రాన్ని అందజేసింది .కాలనీలలో సిసి రోడ్లు నిర్మించాలని మంచినీటి వసతి కల్పించాలని విద్యుత్ సమస్యలు డ్రైనేజీ సమస్యలు పరిశించాలని రెగ్యులర్గా చెత్త బండిని కాలనీలలో తిప్పాలని కాలీ ప్లాట్ లో ఉన్న చెత్తాచెదాన్ని క్లీన్ చేయించాలని కోరారు .దలోపురం పరిధిలో మినీ స్టేడియం నిర్మించే అందులో ట్రాక్ ఏర్పాటు చేయాలని రైతు బజార్ గ్రీన్ పార్క్ గ్రంథాలయం కమ్యూనిటీ హాల్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు .సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు,

## పువ్వాడ నాగేశ్వరరావు గారిని పరామర్శించిన కల్వకుంట్ల కవిత



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఈ రోజు కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటనలో భాగంగా సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు గారి ఇంటివద్ద వారిని కలిసి ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకున్నారు వారి సతీమణి విజయలక్ష్మి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వారితో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "భూ భారతి చట్టం - రైతుల చుట్టం"

-రైతులు భారీ ఎత్తున హాజరు కావాలి .

-ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కమిషనర్ మరియు రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారు.




ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:

ఖమ్మం రూరల్ మండలంలో భూ భారతి చట్టం – రైతుల చుట్టం కార్యక్రమం ను పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలో వున్న అన్ని గ్రామాలలో ఈ రోజు మరియు రేపు సాయంత్రం 'టామ్–టామ్ ' ,మైక్ సెట్ ద్వారా చాటింపు వేయించి ఉదయం 9 గంటలకు అమ్మ ఫంక్షన్ హాల్ ,రెడ్డి పల్లి యందు పెద్ద సంఖ్యలో రైతులను ప్రజలన అవగాహన సదస్సులో పాల్గొనే విధంగా చూడవలసినది మున్సిపాలిటీ సిబ్బందిని

# ఈనెల 27న బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ

## –ఇంటింటికి బొట్టు పెట్టి ప్రచారం చేసిన కాపు సీతాలక్ష్మీ,కృష్ణ దంపతులు





**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–**
బీఆర్ఎస్ పార్టీ 27న వరంగల్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించనున్న రజతోత్సవ మహా సభకు ప్రజలు వేలాదిగా హాజరయ్యేలా కాపు సీతాలక్ష్మీ దంపతులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. రామవారం ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి సభకు ఆహ్వానం పలుకుతున్నారు. ఆదివారం ఎంపీ వృద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు రామవరంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల గల నిబద్ధతతో, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రతి కుటుంబాన్నీ కలిసి సభలో పాల్గొనాలని కోరారు. ప్రజలతో బిఆర్ ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలిజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మోసాగించారని అన్నారు. ప్రత్యక్ష ప్రచారం చేయడం స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది.ఈ దంపతుల సేవా దృక్పథం, పార్టీ పట్ల ఉన్న అంకితభావం నమ్మకం ఇతరులకు ప్రేరణగా మారుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా బక్ష్, షరీఫ్ మధు బాబు జాన్, ఈశ్వరి, సుమ, రమ్య కృష్ణ, తమ్మిశెట్టి నాగమని, పల్లవి, సుల్తానా, కతిజ, ఆషాపాసి, స్వాతి, నందిని, రాణి, వరలక్ష్మి, వాసుకి, మాలతీ, దేవి, శైలజ, అప్పు, నవత, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ ఆధ్వర్యంలోఘనంగా టిడిపి అధినేత నారా జన్మదిన వేడుకలు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఇల్లందు టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ శ్రేణులు భారీ కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగాతెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ 75 సంవత్సరాలు సంవత్సరంలో అడుగుపెడుతున్న నారా చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. 28 ఏళ్ల కే మంత్రిగా ,9 సంవత్సరాల 9 నెలలు ముఖ్యమంత్రిగా13 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా రాష్ట్రంలోనూ సేవలందించిన చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఉమ్మడి రాష్ట్రాన్నిఎంతో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60 శాతం ఆదాయం వస్తున్నా హైదరాబాద్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబునాయుడని అన్నారు. ఆనాడు హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు కి



దక్కుతుందని ఎన్నో అంతర్జాతీయ కంపెనీల హైదరాబాదులో తీసుకురావడంలో లో బాబు పాత్ర కీలకమని వారు తెలియజేశారు. ఎంతో ఓర్పుతో నేర్పుతో నేటి రాజకీయ నాయకులకు ఆయన ఎంతో ఆదర్శమని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎంతో క్రమశిక్షణతో ముందుకు సాగుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారు నర్సన్న, శ్యామ్ తీవరి,అయ్యోరి, ముల్కల పల్లి నాగేశ్వరరావు, పుచ్చకాయల సత్యనారాయణ, చిలిమల బాబు,కంది రవి,భాస్కరావు దేశవత్ శ్రీహరి, దాసరి గోపాలకృష్ణ,,గ్గోలా రాజేష్, ,మాటేలా రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిస్పెన్సరీనీ ఏరియా హాస్పిటల్గా ఆధునికరించాలి

## –బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్..



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సింగరేణి స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జె.వి.ఆర్ డిస్పెన్సరీని సందర్శించిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు. డిస్పెన్సరీ ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు. డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని తీగల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. 2014 లో సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరిని ఏర్పాటు చేశారు. డిస్పెన్సరీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా డిస్పెన్సరీలో మరియు సంజీవని అంబులెన్స్ లో కార్డియాక్ మానిటర్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీ కి వచ్చే ఉద్యోగులకు వెయిటింగ్ రూమ్ , డిస్పెన్సరీ స్టాఫ్ బైక్ షెడ్ , మ్యాన్ పవర్ , స్టాఫ్ నర్స్ , స్కావెంజర్ లను ఏర్పాటు చేయాలని కోరారు.సత్తుపల్లిలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి మరియు సింగరేణి సంస్థ అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు.సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సంబంధిత సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , అశోక్ , సతీష్ , ప్రమీల ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# గుడిసె వాసులకు ఇంటినంబర్లు కేటాయించి సమస్యలు పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్‌కు సిపిఎం వినతి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )–**
ఇల్లందు పట్టణం, మండలంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న దేవులపల్లి యాకయ్య నగర్, సున్నం రాజయ్య నగర్, మల్లు స్వరాజ్యం నగర్ గుడిసె వాసులకు ఇంటి నంబర్లు కేటాయించాలని ఇతర మౌళిక సౌకర్యాలు కల్పించాలని,జెకే ఓసి నిర్వాసితులకు ఇచ్చిన క్వార్టర్స్ కూల్చివేత నిలిపివేయాలని,పైలట్ గ్రామామైన పూబెల్లి లో ఇందిరమ్మ ఇండ్లు రానివారికి ఇవ్వాలని మంచి నీరు, ఇంటి స్థలం, రేషన్ కార్డులు,విద్యుత్ మీటర్లు వంటి ఇంటింటి సర్వే లో వచ్చిన సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటీల్ సిపిఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ వినతిపత్రంను అందజేశారు.ఈ సందర్బంగా సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ మాట్లాడుతు వినతిపత్రం లో పేర్కొన్న సమస్య లపైన కలెక్టర్ సానుకూలంగా స్పందించారని నిర్వాసితులకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని, గుడిసె వాసులపట్ల స్థా నిక తహసీల్దార్ కు సర్వే నిర్వహించాలని ఆదేశించారని, ఇందిరమ్మ ఇండ్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారని తెలిపారు . ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జా సురేష్, లతో పాటు గుడిసె వాసులు, నిర్వసితులు ఉన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం

## –పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ళ గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర, లక్ష్మణ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఆలయ అర్చక సిబ్బంది వారికి సంప్రదాయ బద్ధంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు రాముల వారి కృపతో రేగళ్ల ప్రాంతం సస్యశ్యామలం కావాలని, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులనాడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహక కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# తెలంగాణలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 21 :**
తెలంగాణలో పట్టణంలో ప్రధాన సెంటర్లో టి టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మెయిన్ సెంటర్లో చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని టి టిడిపి నాయకులు పోట్రు శ్రీనివాసరావు జాస్తి శ్రీను లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి టిడిపి నాయకులు కట్టా గోపాలరావు , మద్దినేని రాధాకృష్ణ , మీసాల కృష్ణ, మండే పూడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 21, ఏప్రిల్ 2025

# సిపిఐ మాజీ ఎంపీ, గని కార్మిక నేత టిబి విఠల్‌రావు తనయుడు రాకేష్ మృతి

**ఘన నివాళులర్పించిన సిపిఐ శ్రేణులు**

**కొత్తగూడెం నుంచి మృతదేహాన్ని హైద్రాబాద్‌కు తరలింపు**

**విఠల్ రావు కుటుంబానికి అండగా ఉంటాం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు, తొలితరం కమ్యూనిస్టు, దివంగత నేత టి బి విఠల్ రావు తనయుడు, కొత్తగూడెం పట్టణం రైటర్ బస్తీకి చెందిన టిబి రాకేష్ (60) అనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. తన ఇద్దరు చెల్లెలు ప్రతిమ, అరుణతో మృతుడు రాకేష్ రైటర్ బస్తీలో నివాసముంటున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాకేష్ శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. రాకేష్ మృతదేహం వద్ద నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యుల సూచన మేరకు హైదరాబాద్లోని చిలకలగూడలో ఉంటున్న విఠల్ రావు రెండో కుమారుడు గణేష్ గృహానికి రాకేష్ మృత దేహాన్ని అంత్యక్రియలు జరిపేందుకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వర్కర్స్ యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు రాకేష్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె స్వామి, వి మహేందర్, అయ్యాలం, ఆర్ శేఖర్ , ఇన్సాఫ్ భద్రాద్రి జిల్లా నాయకులు ఎస్ కె ముక్తియార్ తదితరులు మృతదేహంపై పార్టీ జెండాని, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించారు, అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా, ఏఐటీయూసీ నేతగా ప్రజలకు, కార్మికవర్గానికి విఠల్ రావు యెనలేని సేవలు అందించారని, పార్లమెంటు సభ్యునిగా బొగ్గుగని కార్మికులకు బోనస్ (పిఎల్ఆర్) చట్టాన్ని విఠల్ రావు సాధించిపెట్టారని తెలిపారు. యూనియన్ను, పార్టీకి సేవలందించిన విఠల్ రావు కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని స్పష్టం చేశారు.

# చర్చిలలో ఈస్టర్ పండుగ వేడుకలు

**ఆర్‌సిఎం చర్చ్‌లో కొవ్వత్తుల ప్రదర్శన**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ డే సందర్భంగా యేసు క్రీస్తు ప్రార్ధన మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. క్రైస్తవ సోదరులు నలభై రోజుల ఉపవాస దీక్షల అనంతరం గుడ్ ఫ్రైడే తదుపరి వచ్చే ఆదివారాన్ని ఈస్టర్ పండుగగా పిలుస్తారు.ఏసు క్రీస్తు గుడ్ ఫ్రైడే న మరణించి మూడు రోజుల తరువాత ఆదివారం తిరిగి లేచిన సందర్భాన్ని



పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు మహిళలు గొప్ప వేడుక జరుపుకుంటారు.మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చి ఫాథర్ బందనాదం శౌరి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అర్ధ రాత్రి కొత్త నిప్పును వెలిగించి దానితో కొవ్వొత్తులు వెలిగించి యేసుక్రీస్తు తిరిగి లేచారనే సంతోషకర విషయాన్ని పాటల ద్వారా స్వాగతం పలుకుతారు. కొత్త నీరు,కొత్త నిప్పు,కొత్త దివితో జీవితాలను నూతన పరచుకొని ఆయన తిరిగి లేచారని విశ్వసించి ప్రపంచ క్రైస్తవులు గొప్ప వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. అనంతరం ఆదివారం సంఘ సభ్యులు ప్రేమ విందు కార్య క్రమాలు జరుపుకొని ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్య క్రమంలో కాకర్ల,వినోబా నగర్,తది తర గ్రామాల క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ లైన్ రోడ్డు వెడల్పు పనులు వెంటనే పూర్తి చేయాలి





**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్**

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**త్వరలో కలెక్టర్‌ను కలవనున్న బస్తీ వాసులు**

కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్ న్యూస్)- గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు వెడల్పు పేరుతో సింగరేణి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎన్టీఆర్ బొమ్మ వద్దకు వరకు రోడ్డు వెడల్పు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోడ్డు పనులను గత మూడు సంవత్సరాల నుండి నత్త నడక నడుస్తూ రోడ్డుకి ఇరువైపులా తవ్వేసి ఎవరికీ పట్టనట్లుగా సంబంధిత అధికారులు వివరిస్తున్నారనీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు వెడల్పు చేసి రోడ్డును అభివృద్ధి పరచాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక హనుమాన్ బస్తి సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు వెడల్పు పేరుతో ఇండ్ల ముందు దుకాణాల ముందు ఎక్కడబడితే అక్కడ తవ్వేసి పనులు మరమ్మత్తులు చేయకుండా ఆపు చేయడం వల్ల బస్తీలకు వెళ్లే అవకాశం లేదని గుంతలు గుంతలు గా ఉండడం వల్ల ఆటోలు వాహనాలు తిరగలేని స్థితి ఉందని ఆక్సిడెంట్లు కూడా అవుతున్నాయని ఆవేదన అవ్యక్తం చేసారు. ప్రమాదాలు జరిగిన తర్వాత రోడ్డు వెడల్పు పనుల వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో వెంటనే రోడ్డు వెడల్పు చేసి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. పనులు వెంటకే ప్రారంభించక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు . త్వరలోనే సంబంధిత ప్రజలను తీసుకొని కలెక్టర్ వద్దకు వెళుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు, శాఖ కార్యదర్శి గుగులోత్ చక్రం, నాయకులు గిరి, అల్తాఫ్, బాబురావు , గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులది ప్రముఖ పాత్ర



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - నీళ్లు నిధులు, ఉద్యోగాల కోసం ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ ఉద్యమంలో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, సాధించిన తెలంగాణ రాష్ట్రంలో మన ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల పాత్ర ఎంతో ఉందని, తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు పులి లక్ష్మయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో నీ సెంట్రల్ పార్క్ లో ఏర్పాటు చేసిన అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ మీటింగ్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగుల సమస్యలపై ఎప్పుడూ పోరాడుతూ పోరాడుతూ ఉంటామని త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబడే కార్పొరేషన్ వల్ల ఉద్యోగస్తులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ యాక్షన్ కొత్త కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కమిటీలో అన్ని శాఖలవారు వివిధ హోదాల్లో ఉండటం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సద్గుర్తి దిలీప్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, జనరల్ సెక్రెటరీ ఎం అన్వేష్, ఎస్సీ డెవలప్మెంట్ కోశాధికారి డి కార్తీక్, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మదీనా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలోఘనంగా ఈద్ మిలాప్




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక మదీనా మస్జిద్ ప్రాంగణంలో ఉస్మాన్ పాషా అధ్యక్షతన రామవరం లోని అన్ని వర్గాల ప్రముఖులందరిని ఆహ్వానించి కులమతాలకు అతీతంగా ఘనంగా ఈద్ ముబారక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య, మాదిగ సంఘం అధ్యక్షులు కొయ్యడ వెంకన్న, వర్తక సంఘం నాయకులు తూముల శ్రీనివాస్,కనుకుంట్ల శ్రీనివాస్, మైనార్టీ జిల్లా నాయకులు జానీ పాషా, ఎం ఆర్ పీ ఎస్ నాయకులు హరిబాబు , కుమార్, ఐఎంఏ జిల్లా నాయకులు చాంద్ పాషా,పాత్రికేయ మిత్రులు ఉమాకాంత్, రవి వర్మ పాల్గొని ప్రసంగించారు.ఈద్ మీలాప్ కార్యక్రమంతో కులమతాలకు అతీతంగా అందరూ ఒకే వేదిక పై రావడం సంతోషదాయకం అని భిన్నత్వంలో ఏకత్వానికి ఇలాంటి కార్యక్రమాలు పునాది అని పలువురు అన్నారు.హిందూ ముస్లిం క్రిస్టియన్లు అని తేడా లేకుండా అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మెలగాలని రానున్న రోజుల్లో యువతకు ఆదర్శంగా నిలవాలని పలువురు అన్నారు. మతతత్వ మతోన్మాద శక్తుల నుండి యువతను కాపాడుకోవాలని ,సర్వమత సౌభ్రాతృత్వాన్ని సాధించడానికి ఇలాంటి కార్యక్రమాలు పునాదులు అని పలువురు అన్నారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ప్రధాన కార్యదర్శి అంకుష్, మైనార్టీ నాయకులు జమీల్ , జావేద్ మొహమ్మద్, యాకూబ్ పాషా,ఆలిం , ఖాజా, గౌస్, సయ్యద్ యాకూబ్, అలి,నాయకులు బొంకూరు పోషం ,శనిగరపు కుమార్, జంగం కృష్ణ, మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత కొమరంభీం పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి :మాజీ యంపిపి మంజు భార్గవి

### హక్కుల సాధనకు ఆదివాసీలు నడుం బిగించాలి

### టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)** నేటి యువత కొమరం భీమ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు మండల కేంద్రంలో గల ఆదివాసీ కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆదివాసి ఐక్య కార్యా చరణ సమితి మండల అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొమరం భీం ఆదివాసీల ఆశాజ్యోతి,అని ఆదివాసీల హక్కుల కోసం, నిజాం ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు గా చరిత్రలో నిలిచారని, జల్ జంగల్ జమీన్ (నీరు,అడవి,భూమి )అనే నినాదంతో ఆదివాసీల హక్కులను కాపాడటానికి తన ప్రాణాలను అర్పించిన వీర యోధుడు కొమరం భీమ్ అన్నారు. అనంతరం టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మాట్లాడుతూ,నేటి యువత కూడా కొమరం భీం పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, సమాజంలో అన్యాయానికి, అసమానతలకు వ్యతిరేకంగా నిలబడి, సమానత్వం, హక్కుల కోసం పోరాడాలని. దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వగుణం, సామాజిక బాధ్యత వంటి విలువలు అవసరమన్నారు. హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్న మైనదని ఆదివాసి హక్కుల పరిరక్షణకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు మాజీఎంపీపీ పడిగ సమ్మయ్య, మాజీ సర్పంచ్ మెస్సు కోటేశ్వరరావు ఈసం సాంబశివరావు పిఏసిఎస్ డైరెక్టర్, ఏఈడబ్ల్యూసీఏ జిల్లా కార్యదర్శి జోగ.రాంబాబు,ఊకె కిషోర్బాబు,వజ్జపగడయ్య,గొగ్గల.వెంకటేశ్వర్లు,బట్టు,సురేష్,కొమరం,వెంకటకృష్ణగొగ్గల,గాదెరాజు,,సుబ్బారావు,ఎరెం, బాలకృష్ణ,గోగ్గల.వినోద్, ఏడుల్ల రామనాథం, ఏడుల్ల,రమేష్,గొగ్గలలక్ష్మయ్య,కొమరం,గాదెరాజు,కల్తీ,హనుమంతు,మెస్సు,శ్రీను,చందా,వీరయ్య,వట్టం ముత్తయ్య,ఏడుల్లఅంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

**కొత్తగూడెంకలెక్టరేట్, సూర్య (మేజర్న్యూస్)** - రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం,అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐడిఓసి కార్యాలయానికి రావద్దని సూచించారు.




# సింగరేణిలో ప్రైవేటీకరణను ఆపాలి

### తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**- సింగరేణిలో ప్రైవేటీకరణను ఆపాలని ఈనెల 22 నుండి 25 వరకు మైన్ నుండి జిఎమ్ ఆఫీస్ వరకు పలు డిమాండ్లతో మెమోరాండం ఇచ్చే కార్యక్రమం వాల్ పోస్టర్‌ను టిబిజికేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాపుకృష్ణ మాట్లాడుతూ సింగరేణికి నూతన గనులు కేటాయించాలని, అండర్ గ్రౌండ్ గనులు, ఓపెన్ కాస్టులలో ప్రైవేటీకరణను పూర్తిగా నిలిపివేయాలని, రామగుండం రీజియన్లో కార్మికులకు స్వచ్ఛమైన మంచినీరును సరఫరా చేయాలని కొరకు. అదేవిధంగా కార్మికులు, కుటుంబసభ్యులను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్కు పంపే రెఫరల్ విధానాన్ని సమీక్షించి మెరుగైన విధానాన్ని అమలు చేయాలన్నారు. గనులను వేలం వేసే ప్రక్రియను నిలిపివేయాలని, సింగరేణిని కాపాడుకునే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని, బెల్లంపెల్లి ఏరియాలోని మాదారంలో మంచినీటి ఎద్దడి నివారణకై తక్షణ చర్యలు చేపట్టాలని ప్రధానమైన డిమాండ్లను ఈ పోస్టర్లో ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య జాయింట్ సెక్రటరీ వసికర్ల కిరణ్, సెంటర్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, శనిగరపు శంకర్, ప్రసాద్,కంచర్ల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రెటరీలు వర్మ, అశోక్,ఫిట్ సెక్రటరీలు సూరజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలి

### బొగ్గుగనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలి

### సింగరేణి లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

### టీబీజీకేఎస్ నేతలు కాపు కృష్ణ, వాసి కర్ల



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)**- 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, సంయుక్త కార్యదర్శి వాసికార్లకు కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం బస్టాండ్ సెంటర్లోని టీబీజీకేఎస్ కార్యాలయంలోకార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన ఈనెల 22వ తేదీన యూనియన్ ఆధ్వర్యంలో జరగనున్న ఆందోళన కార్యక్రమాలకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.నూతన గనులు కేటాయించాలని, గనులు వేలం వేసే ప్రక్రియ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ టీబీజీకే సాధ్యం ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా కార్మికులకు వారి కుటుంబాలకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సుకు రిఫరల్ విధానాన్ని సమీక్షించి మెరుగైన విధానాన్ని అమలు చేయాలి కోరారు.అండర్ గ్రౌండ్ గనులు, ఓపెన్ కాస్ట్ గనులును ప్రైవేటీకరణ విధానాన్ని నిలిపివేయాలని, ఇతర సమస్యలపై యూనియన్ నాయకులతో యాజమాన్య చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కేంద్ర సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్,కేంద్ర కమిటీ సభ్యులు విజయ్,ప్రసాద్,కంచర్ల శ్రీనివాస్,కార్పొరేట్ సెంట్రల్ కమిటీ సభ్యుడు రవి వర్మ,సెంట్రల్ వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సూరజ్, పీవీకె 5 ఇంక్లైన్ పిట్ కార్యదర్శి నేమిల వెంకటేశ్వర్లు,కిష్టారం ఓపెన్ కాస్ట్ పిట్ కార్యదర్శి అశోక్,బోరింగ్ శంకర్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదా??





### ఎండాకాలం మంచినీటి బాధలు కనబడట్లేదా ?

### సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

### ప్రజా సమస్యలపై బస్తీల్లో సిపిఎం నిరసన

**కొతగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)** -మున్సిపల్ అధికారులకు పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ఆరోపించారు. పాత కొత్తగూడెం 3 ,4 వార్డులు, ప్రగతినగర్ 18, 19 వార్డులలో మంచినీటి సమస్య, డ్రైనేజీ, స్థానిక సమస్యలు పరిష్కరించాలని స్థానిక బస్తీలలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ కనీసం ఎండాకాలం కూడా మంచినీళ్ళు అందించే స్థితిలో లేరని విమర్శించారు. ఎండాకాలం ప్రజలకు మంచినీటి కష్టాలు ఎక్కువయ్యాయనీ,కిన్నెరసాని నీరు పదిహేను రోజులకొకసారి చుట్టం చూపున వస్తుందనీ గతంలో వేసిన మిషన్ భగీరథ పంపుల నుండి చుక్క నీరు రాక మంచినీళ్ళ కోసం మహిళలు పడే బాధలు చూసి గుండె చలించిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు తీసుకొని తూతూ మంత్రంగా వార్డు సభలు పెట్టి అర్హుల జాబితా ప్రకటించారు.కానీ లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి నిర్మాణం ఇంకా ప్రారంభించలేదనీ ఆరోపించారు. కొత్తగా వితంతు వృద్ధాప్య పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయడం లేదని, అలాగే కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల పేరు ప్రకటించారు తప్ప వారికి కార్డు ఇవ్వలేదన్నారు.మున్సిపల్ అధికారులు పన్నుల వసూళ్లపై పెట్టిన శ్రద్ధ మున్సిపాలిటీ అభివృద్ధిపై పెట్టడం లేదనీ విమర్శించారు. దీనికి తోడు ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక కౌన్సిలర్లు కూడా వార్డుల అభివృద్ధిని గాలికి వదిలేసారనీ ఆరోపించారు. మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజల దాహార్తిని తీర్చాలని,ప్రతిరోజు కిన్నెరసాని నీళ్లు ఇవ్వాలని, ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజలను కలుపుకొని భవిష్యత్ లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న, టౌన్ కమిటీ సభ్యులు ఆవుల శ్రీరాములు, ఆలేటి శ్రీను, నాగకృష్ణ, నాయకులు దుర్గమ్మ, శైలజ, వంశి, ముత్తేష్, చాంద్, జ్యోతి, రమేష్, శారద, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం

**-118 నెలలుగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిపిఎం**

**-వేసవి కాలంలో బీపీ, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి**

**-వైద్య బృందం చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు**

వైరాసూర్యమేజర్ న్యూస్::

బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే బోడేపూడి కళానిలయం వైద్య శిబిరాన్ని ఆదివారం 118వ నెల విజయవంతంగా నిర్వహించారు. వైరా పట్టణ సిపిఎం పార్టీ బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 118 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. 118 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరు కావడం, ఉదయం 6 గంటల నుండే వాలంటీర్లు నిబద్ధతతో పని చేయటం వలన బోడేపూడి వైద్య శిబిరం విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగు తున్నదని బీపీ, సుగర్,గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీగా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలకు యస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**-ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**









ఖమ్మం (సూర్య బ్యూరో):

ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు వారితోపాటు మహబూ బాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు 1975 కు ముందు లంబాడీలకు %రా% రిజర్వేషన్ లేదని, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ తో మాట్లాడి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని చెప్పారు బంజారాలు భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, పి రఘువీరారెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి రాష్ట్రంలో సమస్యలపై దుర్గాదేవి అలుపెరగని పోరాటాలు చేసిన ఘనత..

**-సింగరేణి(కారేపల్లి) గ్రామంలో ఘనంగా దుర్గాదేవి వర్ధంతి..**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 20)

సింగరేణి గ్రామ నివాసి అయిన కొండపల్లి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం కొండపల్లి కేవల్ నరసింహారావు భార్య. ఆమె మహిళల సమస్యలపై కొండపల్లి దుర్గాదేవి అలుపెరగని పోరాటాలు చేసిందని ఐద్వా కారేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొండెబోయిన ఉమావతి అన్నారు. ఆదివారం కారేపల్లిలో అమరజీవి దుర్గాదేవి 3వ వర్ధంతిని నిర్వహించారు. దుర్గాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సాయుధ పోరాట యోధుడు కేవల్ నర్సింహారావుకు సతీమణిగా అండదండలు ఉంటూ ఐద్వాలో కీలక భూమిక పోషించారన్నారు. మహిళ సంఘం నిర్మాణంలో దుర్గాదేవి పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఆమె అనుసరించిన మార్గంలో మహిళ సమస్యల పరిష్కారంకు పోరాటాలు చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు ఇదిగాని శారద, చిత్తారు రమాదేవి,మేకల మౌనిక,,రమ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పల్లెలో సమస్యల పరిష్కారం పోరాటం...

**-చేయాల్సిందే హక్కులు సాధించాల్సిందే..**

**-ఈనెల 22న మండల కార్యాలయం ఎదుట ధర్నా...**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్




సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 20) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిని మర్చిపోయినవి. ఇప్పటికైనా ప్రభుత్వాలు నేర్చుని పల్లె గ్రామాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నది. నిధులు నియమకాలు కచ్చితంగా పాటించాలి. కమ్యూనిస్టులు అంటే పారిపోయే మనస్ఫూర్తిగా కాదు ఎదురు తిరిగి మా హక్కులు మాకు కావాలని అడిగే ధైర్యం ఉన్న వారు. ఒక్క ఎర్ర జెండా ఉన్న ప్రభుత్వాలు గడగడ వెనకాల్సిందే. ఇప్పటికైనా ప్రభుత్వాలు పార్టీలు ఓటు బ్యాంకు కోసం పని చేయకుండా ప్రజల కోసమే పని చేస్తున్నాము అనే పద్ధతిలో ఉండాలి. ప్రభుత్వంలో గెలిచిన తర్వాత ప్రజలకు జవాబు తరంగా ఉండాలి అంతేకానీ వారిపై అజమాయిషి చేసే హక్కు ఎవరికీ లేదు సార్వభౌమాధికారాన్ని ఎప్పుడు కూడా చేయకూడదు దుర్వినియోగం చేస్తే దానికి మూన్యాలు చెల్లించాల్సిందే... ఇది కమ్యూనిస్టులు ఆలోచన కాదు ప్రజల ఆలోచన కూడా. పల్లెలకు నిధులు విధిలించక పోవటంతో సమస్యలతో కూనరిల్లుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సీపీఐ(ఎం) సర్వేలతో వెలికి తీస్తుందన్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు సరిగా లేక జనం అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు దరఖాస్తులకే పరిమితమైనాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అసంబద్ధంగా జరిగిందని, ఇల్లు లేని వారికి ఇందిర్మఇల్లు రాలేదన్నారు. రేషన్ కార్డులు ఇవ్వక పోవటంతో ప్రభుత్వ పథకాలు అందలేటం లేదన్నారు. రైతు రుణమాఫీ 40 శాతం మందికి ఇవ్వకుండా పూర్తి అయినట్లు ప్రకటించటం విద్దూరంగా ఉందన్నారు. రైతు భరోసా పూర్తి కాలేదని, ఇందిరమ్మ ఆత్మీయభరోసా ఊసు ఎత్తటం లేదన్నారు. మహిళలకు రూ.2500 పై మంత్రుల నోటినుండి మాట రావటం లేదన్నారు. సీపీఐ(ఎం) సర్వేలో వెలికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా ఈనెల 22న సింగరేణి మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ,కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, ఎస్కె.బందేలి తదితరులు పాల్గొన్నారు.

## నా పెండ్లికి సీఎంను రావాలి...

**-వైరా ఎమ్మెల్యేకు యువకుడి వినతి..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్20)తన పెండ్లికి సీఎం రేవంత్‌రెడ్డి రావాలని సీఎం వచ్చిన రోజే తన పెండ్లి ముహూర్తంగా పెట్టుకుంటానంటూ యువకుడు వైరా ఎమ్మెల్యేకు మాలోత్ రాందాస్‌నాయక్ విన్నవించాడు.కారేపల్లి మండలం మేకలతండాకు చెందిన భూక్యా గణేష్ కు సీఎం రేవంత్‌రెడ్డి అంటే వల్లమాలిన అభిమానం.తనకు పెండ్లి సంబంధాలు కుదిరాయని తన పెండ్లికి సీఎం రేవంత్‌రెడ్డి రావాలని ఆకాంక్షను యువకుడు వెలిబుచ్చాడు.దానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కృషి చేయాలంటూ గణేష్ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చాడు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే గణేష్ కోరికను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.



# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి..

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-తల్లాడ మండలం రంగంబంజర ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ తల్లాడ మండలం, రంగంబంజర గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఈనెల 23వ తేదీన భూభారతి పై అవగాహన సదస్సు

**- తాశీల్దార్. ఉషా శారద.**



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం2025 పై మండల రైతులకు 23వ తేదీ బుధవారం జమలాపురంలోని వాసిరెడ్డి కళ్యాణ మండపం నందు సాయంత్రం రెండు గంటల నుండి జిల్లా కలెక్టర్ ముజా మిల్ ఖాన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరగనున్నదని తాశీల్దార్ మన్నె. ఉష శారద తెలిపారు. ఈ అవగాహన సదస్సు చట్టం2025 యొక్క ముఖ్య ఉద్దేశం, చట్టం విధి విధానాలను రైతులకు వివరించడం జరుగుతుందని తాశీల్దార్ తెలిపారు. ధరణి స్థానంలో ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి నూతన ఆర్ఓ ఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతోందని ఆమె తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్య అంశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా సమావేశంలో రైతులకు వివరిస్తారని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ హాజరవుతారని, మండల పరిధిలోని ప్రజలు, రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు అవగాహన సదస్సుకు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూపకల్పన.....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, -మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**-నేలకొండపల్లి మండలం రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఏప్రిల్ -20:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలంలోని రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, వీటిలో మన ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం ఒకటని అన్నారు. గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసి నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. రావిగూడెం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి అధికారులు 64 దరఖాస్తులు వివిధ భూ సమస్యలకు సంబంధించి స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. షెడ్యూల్ ప్రకారం మండలంలోని బోదలబండ గ్రామంలో ఆదివారం తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ రెవెన్యూ సదస్సు నిర్వహించి 103 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై గ్రామస్థుల నుండి స్వీకరించి, దరఖాస్తుదారులకు రశీదులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి, మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన.....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-జిల్లాలోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు**

**-ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**





**ముదిగొండ/ఖమ్మం (సూర్య బ్యూరో):** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి సరిహద్దు చెక్ పోస్ట్ లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి కేజిబీవీలో అందిస్తున్న భోజనం, విద్యా బోధన, వసతుల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేజీబీవీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .అంతకుముందు వల్లభి షేర్ మహమ్మద్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మన జిల్లాలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రవాణా జరిగేందుకు వీలు లేదని, పకడ్బందీగా నిఘా పెట్టాలని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సప్లై( లైన్లు) వేయించండి..

### -న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఏం ఎల్ ఏ రాందాస్ కు వినతి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కరెంట్ సౌకర్యం కల్పించాలని రామనరసయ్య గ్రామ రైతులతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు ఎస్కే ఖాసీం భనోత్ కిషన్, భాష వైరా ఏం ఎల్ ఏ మాలోత్ రా%శీ%దాస్ నాయకుని క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయనను కలిసి విజ్ఞప్తి చేశారు.నీళ్ళ సౌకర్యం వుండి కూడా కరెంట్ సౌకర్యం లేక తమ పొలాలను సాగు చేసుకోలేక పోతున్నామని తమరి సహకారంతో వేసుకున్నమని కరెంట్ లైన్ కోసం 40మంది 10.40 లక్షల రూపాయల డి డి లు చెల్లించన ఫారెస్ట్ అధికారుల అనుమతి కావాల ంటూ విద్యుత్ శాఖ అధికారులు జాప్యం చేస్తున్నారని గత ప్రభుత్వం పోడు భూములకు పట్టలిస్తే వాటికి మీ సహకారంతో బోర్లు వేసుక ంన్నామని కరెంట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఏం ఎల్ ఏ ముందు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ సంభందిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైరా మార్కెట్ మాజీ చైర్మన్ సూరంపల్లి రామారావు సమక్షంలో వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ సర్పంచ్ కంపసాటి వెంకన్న,భూక్యా.శంకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పాశం అప్పారావు,మంగిలాల్, బాణోత్ విక్రమ్ ,గడ్డి శ్రీను, మత్రు కిరణ్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అభివృద్ధి శూన్యం..

### - ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ...

### -తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ తోనే బహుజనుల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 20)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన విఫలమైందని వైరా ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ విమర్శించారు.ఆదివారం సింగరేణిలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు హామీ గుప్పించి అమలు చేయక వంచించారన్నారు.కాంగ్రెస్ పాలన 15 నెలల లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.బీఆర్ఎస్ ప్రతి పని బహుజనుల బాగుకు చేసిందన్నారు.10 ఏండ్లలో రాష్ట్ర ప్రజలు నిశ్చింతగా ఉన్నారన్నారు.రైతు రుణమాఫీ చేయకుండా చేసినట్లు చెప్పుకోవటం సిగ్గు చేటన్నారు.రైతు భరోసాఇవ్వలేని వారు ఇందిరమ్మ ఆత్మీయభరోసా అంటూ ప్రజలను మభ్యపుచ్చుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనపై విసుగు చెందిన ప్రజలు బీఆర్ఎస్ భరోసా కోసం ఎదురుచ ూస్తున్నారన్నారు. వరంగల్ లో ఈనెల 27వ తేదీన నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు,అంబురానంట రనున్నాయన్నారు.ఈ వేడుకల్లో మండల ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గని విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాణోత్ కుమార్,అంగోత్ మత్రు,నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు,నామా శంకర్,జూపల్లి రాము పాల్గొన్నారు.

## బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనం,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆదివారం భిక్షాటన చేసే యాచకులకు, వృద్ధులకు మరియు వికలాంగులకు బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు పండ్లు,భోజనం,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా బాలు మాట్లాడుతూ...ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని యాచకులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు.చాలామంది ఎండ దెబ్బకు సొమ్మసిల్లి పడిపోతున్నారని,వారి ఆరోగ్య జాగ్రత్తల దృశ్య తన వంతుగా సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్.ప్రవళిక,పంది వేణు,కె.సైదులు,పడిశాల వీరస్వామి,సీతారాములు,కాశయ్య,చక్కయ్య పాల్గొన్నారు.





# వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లీంలకు మేలు

### - పాత వక్ఫ్ చట్టం అమలు.. చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకోవడమే

### - వందలో 70శాతం మందికీ అన్యాయమే జరిగేది,- బీజేపీ కొత్త చట్టంతో మైనార్టీ మహిళలకు ఉపయోగం

### - ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలే తీసుకోవాలి

### - బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

వక్ఫ్ బోర్డు సవరణ చట్టం అమలుతో పేద ముస్లీంలు ముఖ్యంగా మైనార్టీ మహిళకు ఎంతో మేలు చేకూరుతుందని, పాత వక్ఫ్‌బోర్డు అమలు అంటే చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే చందంగానే ఉంటుందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకులు సుంకర మౌనిక విమర్శించారు. వక్ఫ్ చట్ట సవరణ 2025 జన జాగరణ అభియాన్ పేరుతో ఖమ్మం నగరంలోని ఓ హోటల్ లో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిథులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. తొలుత వక్ఫ్ సవరణ చట్టాన్ని పార్లమెంటు, రాజ్యసభల్లో ప్రవేశపెట్టి వాటిని ఆమోదించిన భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బీజేపీ తమిళనాడు, కర్నాటక సహ ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం వలన ముస్లీం మైనార్టీలకు వనగూరే ఉపయోగాలు, పకడ్బందీగా అమలు కాకపోతే వచ్చే నష్టాలను గురించి చరవాణిలో తన సందేశం ద్వారా తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించిన బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు, ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యానికి మేమే కారణం అని జబ్బలు చరుచుకునే కాంగ్రెస్ నేతలు, వారికి వత్తాసు పాడుతూ పబ్బం గడుపుకునే కమ్యూనిస్టు పార్టీలు, ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ తొత్తు పార్టీ అయిన బీఆర్ఎస్‌లు కలిసి వక్ఫ్ చట్ట సవరణ గురించి ముస్లిం మైనార్టీలను భయాందోళనలకు గురి చేస్తూ దేశాన్ని అగ్నిగుండంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వందలో 70శాతం మందికి అన్యాయం జరిగితే కేవలం ధనిక ముస్లింలకు మాత్రమే మేలు జరిగేదని వివరించారు. ఇక 1925లోనే బ్రిటిష్ పాలకులు వక్ఫ్ చట్టాన్ని ప్రారంభించారని, 2013లో యూపీఏ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చట్టంగా మార్చి వక్ఫ్ బోర్డుకు అనేక హక్కులను కల్పించి దోచుకోవడానికి నాందీ పలికిందని విమర్శించారు. వక్ఫ్‌బోర్డు వలన ముస్లీంలకు అన్యాయం తప్ప ఉపయోగం ఏమాత్రమూ లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరిచేందుకు, వారిని చైతన్యపరిచేందుకు బీజేపీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హైకోర్టు అడ్వకేట్ మౌనిక సుంకర, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఇప్పటి వరకు అమల్కైన వక్ఫ్‌బోర్డు చట్టంతో పేద, మధ్యతరగతి ముస్లీంలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మైనార్టీ కుటుంబాల్లో యువతుల వివాహం చేసే హక్కు కూడా వక్ఫ్‌బోర్డు నిర్ణయం మేరకే జరిగేదని, తల్లిదండ్రుల ఆస్తుల్లో మహిళలకు హక్కు లేకుండా వక్ఫ్‌బోర్డు కఠినంగా వ్యవహరించేదని విమర్శించారు. ఎక్కడ ఖాళీ జాగా కనిపించినా అది వక్ఫ్‌బోర్డుదేనంటూ ధౌర్జన్యం చేసేవారని, అప్పటి చట్టంలో వక్ఫ్‌బోర్డు నిర్ణయాలను కోర్టు వ్యవస్థ కూడా ప్రశ్నించే అవకాశం లేకుండా ఉండేదని వివరించారు. దేశ పౌరుల ప్రతిష్టను కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష నేతలు ప్రపంచదేశాలకు తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్ర నేతలు తమ డిఎన్‌ఏ పరీక్ష చేయించుకుంటే ఏదేశానికి చెందినవారో తేట తెల్లమవుతుందని, అలాంటి వారు బీజేపీని విమర్శించడం తమ అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు నున్నా రవి కుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్, కో%-%కన్వీనర్లు వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్‌కె.యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవం - భవిష్యత్తు కోసం భూమిని కాపాడుదాం

ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న వరల్డ్ ఎర్త్ డేను వసంతకాలపు ప్రారంభంలో జరుపుకుంటారు. ఈ రోజు మన భూమిని కాపాడాల్సిన బాధ్యతను గుర్తు చేసుకునే ప్రత్యేక దినంగా నిలుస్తుంది. 1970లో అమెరికాలో మొదటిసారిగా జరుపుకున్న ఈ దినోత్సవాన్ని అమెరికా సెనేటర్ గేలార్డ్ నెల్సన్ ప్రారంభించారు. 20 మిలియన్ల మంది అమెరికన్లు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. 1969లో కాలిఫోర్నియాలో శాంటా బార్బరాలో జరిగిన ఆయిల్ స్పిల్ ప్రమాదం, 10,000కు పైగా సముద్ర జీవరాశుల మృతి వంటి సంఘటనలు ఈ ఉద్యమానికి ప్రేరణగా నిలిచాయి. ఈ ఉద్యమ ఫలితంగానే అమెరికాలో పర్యావరణ రక్షణ చట్టాలు ఎన్విరాన్ మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీ, క్లీన్ ఎయిర్ ఆక్ట్, క్లీన్ వాటర్ ఆక్ట్, ఎం డేంజర్డ్ స్పీసిస్ యాక్ట్ వంటి చట్టాలు రావడానికి దోహద పడింది. అమెరికా పర్యావరణ న్యాయవాది డెనిస్ హేస్ ఈ ఉత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేయడంలో తీవ్ర కృషి చేశారు. ధరిత్రి దినోత్సవం వాతావరణ మార్పు, గ్లోబల్ వార్మింగ్, జీవవైవిధ్య నష్టం వంటి ప్రధాన సమస్యలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 193 పైగా దేశాల్లో దీన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది ఇది 55వ వార్షికోత్సవం. ఈ రోజు, యుఎన్ఈపీసీ, సీబీడీ వంటి అంతర్జాతీయ ఒప్పందాల అమలులో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ఉద్యమం 1990లో గ్లోబల్ స్థాయికి విస్తరించి, 1992లో జరిగిన యుఎన్ ఎర్త్ సమ్మిట్ వాతావరణ మార్పు, జీవ వై విధ్య సమస్యలపై మరియు పర్యావరణ అభివృద్ధిపై విస్తృత చర్చ జరిపింది. 1997 క్యోటో ప్రోటోకాల్ యు ఎన్ ఎఫ్ సి సి ప్రకారం ప్రతి సంవత్సరం గ్రీన్ హౌస్ ఉద్గారాలను తగ్గించేందుకు అంగీకరించింది. 2002 లో జరిగిన జోహాన్స్ బర్గ్ ప్రపంచ సదస్సు పేదరిక నిర్మూలన, నీటి శుద్ధి, పునరుత్పాదక శక్తి వనరులపై దృష్టి సారించింది. 2012 రియో సదస్సు గ్రీన్ ఎకానమీ బయోడైవర్సిటీ, సస్టైనబుల్ డెవలప్మెంట్ పై దృష్టి పెట్టింది. 2016లో 175 దేశాలు ప్యారిస్ ఒప్పందంపై సంతకాలు చేశాయి. 2015ప్యారిస్ వాతావరణ ఒప్పందం సిఒపి 21 ప్రకారం గ్లోబల్ వార్మింగ్ ను రెండు డిగ్రీల సెంటిగ్రేడ్ తక్కువగా నియంత్రించేందుకు ప్రపంచ దేశాలు అమలు చేయాలని 175 దేశాలు ఒప్పంద పత్రంపై సంతకం చేశాయి. 2025 ఎర్త్ డే థీమ్ – "మన శక్తి, మన గ్రహం". దీని లక్ష్యం పునరుత్పాదక శక్తికి మారడానికి, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల మధ్య ఐక్యతను ప్రోత్సహించడం. 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి మూడు రెట్లు పెంచడం ద్వారా మనం పరిశుభ్రమైన గాలి, ఆరోగ్యం స్థిరమైన వాతావరణంతో కూడిన భూగ్రహం భవిష్యత్తును మార్చగలుగుతాము.

**పర్యావరణ పరిస్థితి – సవాళ్లు**

గ్లోబల్ వార్మింగ్, ఓజోన్ పొర క్షీణత, కాలుష్యం, ప్లాస్టిక్ మిగులు, అటవీ నాశనం, పారిశ్రామిక వ్యర్థాలు, నీటి కొరత %–% ఇవన్నీ భూమి పట్ల మన నిర్లక్ష్యానికి నిదర్శనాలు. యునైటెడ్ నేషన్స్ లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపు 18 మిలియన్ ఎకరాల అడవులు నశిస్తున్నాయి. 2017లో ఎర్త్ డే ఆర్గనైజేషన్ "కానోపి ప్రాజెక్టు"ను ప్రారంభించి లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రస్తుతం మహా సముద్రాల్లో 200 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ పేరుకుపోయింది. కేవలం 9% మాత్రమే రీసైకిల్ చేయబడుతోంది.

**పరిష్కార మార్గాలు– మన భాగస్వామ్యం అవసరం**

1. వృక్ష సంరక్షణ: 10 ఏళ్ళ వయసు గల ఒక చెట్టు సంవత్సరానికి 21 కేజీల కార్బన్ డయాక్సైడ్ను గ్రహించి ఆక్సిజన్ విడుదల చేస్తుంది. కావున అటవీ వనాలను పెంచడం అత్యావశ్యకత. 2. శక్తి వినియోగ మార్పు: సౌరశక్తి, పవనశక్తి, జల విద్యుత్, జియో థర్మల్ వనరులను ప్రోత్సహించాలి. 3. పునరుత్పాదక శక్తికి మద్దతు: గ్రీన్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలను పెంచవచ్చు. 4. ప్లాస్టిక్ తగ్గింపు: ప్లాస్టిక్ నిషేధానికి కఠిన నిబంధనలు, రీసైక్లింగ్ను ప్రోత్సహించాలి, 5. కార్బన్ ఫుట్ప్రింట్ తగ్గింపు: ప్రజా రవాణా వాడకం, జీరో మైల్ ఉత్పత్తుల వినియోగం, విద్యుత్ ఆదా అవసరం. రెడ్యూస్, రియూజ్ రీసైకిల్ విధానాలను ప్రోత్సహించాలి. చమురు ఆధారిత వాహనాల వినియోగం, ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పరిమితం చేయాలి.




**ప్రపంచ దేశాల పాత్ర**

ఇండియా ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్లో సభ్యత్వాన్ని పొందింది. చైనా గ్రీన్ ఎనర్జీలో ముందంజలో ఉంది. అమెరికా పునరుత్పాదక శక్తిలో భారీ పెట్టుబడులు పెడుతోంది. జర్మనీ విండ్ మిల్లు, సౌర శక్తిలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది. 2030 నాటికి భారత్ తన శక్తి అవసరాల్లో 50% పునరుత్పాదక వనరుల నుండి పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**యువత – భవిష్యత్తుకి మార్గనిర్దేశకులు**

పాఠశాలలు, కళాశాలల్లో మొక్కలు నాటడం, క్విజ్ పోటీలు, పోస్టర్ క్యాంపెయిన్లు, శుభ్రత కార్యక్రమాలు, వెబ్నార్లు, వర్చువల్ చర్చలు, హైకింగ్, క్యాంపింగ్ వంటి కార్యక్రమాల ద్వారా యువత పర్యావరణ రక్షణ పట్ల అవగాహన పెంచుతోంది. సముద్రతీరాలు, పార్కులు, కాలనీలు, కార్యాలయాలు, పరిసరాలు శుభ్రపరచి ప్రకృతిపై మక్కువ చాటుకుంటారు. జీవవైవిధ్య రక్షణకు సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తారు.

**నిర్ణయం – ప్రతి ఒక్కరి బాధ్యత**

భూమి మన అందరి నివాసం. వృక్షాలే భవిష్యత్తుకు ఆధారం. భూమి మనకు నీరు, గాలి, ఆహారం అందించే తల్లి. ఈ గ్రహాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం. ప్రకృతికి మనం ఎప్పుడూ రుణపడి ఉండాలి. ఇది మనకు మాత్రమే కాదు %–% అన్ని జీవరాశులకూ జీవనాధారం. కాబట్టి దాన్ని సంరక్షించాల్సిన బాధ్యత మనదే. "థింక్ గ్లోబల్, యాక్ట్ లోకల్" అనే నినాదంతో ప్రతి రోజు "ఎర్త్ డే"లా జీవించాలి. భూ గ్రహాన్ని రక్షించుకోడానికి ప్రతిజ్ఞ చేద్దాం. మన భవిష్యత్తు, మన చేతుల్లోనే ఉంది.

## బి ఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**మాజీ మంత్రి పువ్వాడ..**





ఖమ్మం (సూర్య బ్యూరో):
ఈనెల 27న వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభకి అన్ని నియోజకవర్గాల నుండి భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

## కోటపాడు లో షేక్ ఆరిఫ్ కుమార్తెను ఆశీర్వదించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...** రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ ఆరిఫ్ కుమార్తె వివాహ సందర్భంగా కోటపాడు లోని వారి నివాసానికి వెళ్లి కుమార్తె రెహానా ను ఆశీర్వదించి ఈ సందర్భంగా షేక్ ఆరిఫ్ కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య బాలాజీ, స్థానిక నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు, సుధాకర్, అరివికట్ల సుధీర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎస్.కె ఇమామ్ భాయ్, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల పాటల సిడి ఆవిష్కరణ

- విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపేది ఎస్ఎఫ్ఐ, - ఆహ్వాన సంఘం చైర్మన్ ముల్వా శ్రీనివాసరావు
- ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన స్పూర్తితో మహాసభను ఉద్దేశించి పాటలు రాశాను
- హై కోర్ట్ న్యాయవాది విప్లవ కుమార్ ,- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు
- నిరంతరం విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసేది ఎస్ఎఫ్ఐ
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటిసారి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం నగరం వేదిక కానుంది



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఖమ్మం నగర కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 25 26 27వ తేదీలలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పాటల సిడి ఆవిష్కరణను ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ ప్రవీణ్ లు ఆహ్వాన సంఘం చైర్మన్ ముల్వా శ్రీనివాసరావు పాటల రచయిత విప్లవ కుమార్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం సుబ్బారావు ఇతర నాయకులతో కలిసి సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం చైర్మన్ ముల్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని నింపేది ఎస్ఎఫ్ఐ అని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎలాంటి ఒత్తిడి ఉన్న ఎస్ఎఫ్ఐ సంఘంలో చేరితే వాటన్నిటిని విడనాడి ఓ మంచి విద్యార్థిగా తయారవడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. విప్లవ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన చైతన్యం స్పూర్తితోనే విద్యార్థి ఉద్యమంలో నేర్చుకున్న వడవడితో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం పాటల రాశారని యావత్ విద్యార్థిలోకం ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలియజేశారు. నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగంలో వచ్చే సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం విద్యార్థుల్లో ఉంటూ సమస్యలను పరిష్కరించేటువంటి ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మేధావులు విద్యావంతులు, విద్యార్థులు అందరూ ఈ మహాసభలను విజయవంతం చేయాలని ముఖ్యంగా విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేసి వారిలో ధైర్యాన్ని నింపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నామాలక్ష్మీనారాయణ వేముల సదానందం ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు కె.వి నవీన్ గోకినేని కిషోర్, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ డివైఎఫ్ఐ నాయకులు పాషా, మహేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా కమిటీ సభ్యురాలు రాగిణి నాయకులు వినోద్, సుశాంత్ ,త్రినాథ్, జీవన్, లోకేష్, పూజిత, ప్రవళిక ,నవ్య, మహేశ్వరి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.